అనుభవ పశువైద్య చింతామణి
650 పేజీలు, 125 పటాలు, వస్తువుని బైండు. వెల రూ. ఒకటిన్నర శ్రీనివాసులుచౌదరి గారిచే మదరాసు ముద్రింపబడెను. రాయలసీమ ప్రజలు మాత్రమే. ఈ గ్రంథము. మా ఫార్మసీలో దొరుకుచున్నది. చాలును.
వి. పోతిరెడ్డి M.
ఆంధ్ర వైద్య వైద్య ఫార్మసీ,
మదనపల్లి, చిత్తూరు.

516328

ఆంధ్రపత్రిక.

బెంగాలులో మళ్లీక్షామం? —2-వ పే.

నాగార్జున శిల్పపీఠం —2-వ పే.

The Andhra Patrika, Madras. | Regd. No. 1118. | Vol 32. | FRIDAY. 7th September, 1945. | No. 133. | వెల ఒకఅణా. | Founder : K. Nageswara Rao.

తిరిగి వచ్చినతర్వాత ప్రధాన నాయకులతో వేవెల్ చర్చలు?

రాష్ట్రీయ ఎన్నికలకు ప్రాధాన్యం

లండన్, సెప్టెంబర్ 5: వైస్రాయ్ వైస్రాయ్ వేవెల్ ఈ వారం లో ఇంకోసారి ప్రధాన మంత్రులు కలుసుకుంటారని తెలుస్తున్నది.

సంప్రతింపులు మంగళవారం చేరాయన్నీ, వైస్రాయి వచ్చేవారం చివరలో ఇక్కడనుంచి వెళ్లిపోవచ్చునని కూడా తెలుస్తున్నది.

మంత్రివర్గసంఘ సమావేశం

భారతదేశం విషయమై సమాలోచించేందుకు మంత్రివర్గసంఘ సమావేశం జరిగిందని యునైటెడ్ ప్రెస్ విలేఖరి అంటాడు. ఈ సమావేశంలో ఎవరెవరు పాల్గొన్నారో అధికారికంగా వెల్లడి కాలేదు. బహుశా అట్లీ, పెథిక్ లారెన్స్, స్టాఫర్డ్ క్రిప్స్, అల్డర్ హెండర్సన్, స్టాఫర్డ్ క్రిప్స్, మిస్టర్ ఎలెన్ విల్కిన్సన్, లార్డ్ వేవెల్ పాల్గొనిఉంటారనుకోవచ్చు.

వైస్రాయి తెలిపిన దానినిబట్టి భారతదేశ పరిస్థితిని సమాలోచనచేయడం పూర్తి అయింది. సంప్రతింపులలో మొదటిభాగం ముగిసింది. ఇకమీదట మంత్రులు, రాజప్రతినిధులు సూచించిన రీతిగా సాధ్యమైనంత త్వరలో స్వపరిపాలన ఏర్పరచడానికి ఏమిచేయాలన్న విషయమై ఆలోచిస్తారు.

రాష్ట్రీయ ఎన్నికలు

వైస్రాయ్ భారతదేశం తిరిగివెళ్లగానే రాష్ట్రీయ ఎన్నికల విషయమై శ్రద్ధ వహిస్తాడనుకోవచ్చు. భారతదేశ రాజ్యాంగ నిర్ణాయకసంఘం అయిన ప్రజాప్రతినిధి పరిషత్తును ఏర్పాటుచేసేందుకు ఎన్నికలు అవసరమని ఆయన అభిప్రాయం.

పాకిస్థాన్ సమస్య

ఎన్నికల సందర్భంలో పాకిస్థాన్ సమస్య చాలా ప్రధానమైనదని సామాన్యంగా అందరూ అంగీకరిస్తున్న విషయమే. ప్రభుత్వంవారికు ఒక నిశ్చయానికి రాలేదు. పాకిస్థాన్ విషయమై స్టాఫర్డ్ క్రిప్స్ ప్రత్యేకం శ్రద్ధ వహిస్తున్నట్లు తెలుస్తున్నది.

మొత్తంమీద ఈ వారంలో భారత రాజ్యాంగ సమస్య విషయమై నిర్ధారణలు జరుగుతాయి. వైస్రాయ్ అభిప్రాయాలు, ప్రధానులు, విదేశాంగమంత్రి మిస్టర్ ఎలెన్ విల్కిన్సన్ తిరిగి వచ్చేవారం చివరలో భారతదేశం వెళ్లిపోతాడు.

ప్రధాన నాయకులతో సంప్రతింపులు

వేవెల్ న్యూఢిల్లీ వెళ్లిన తర్వాత మరొక సమావేశం జరుపుతాడో లేదో తెలియదు. కాని, ప్రధాన నాయకులను ఆహ్వానించి సంప్రతింపవచ్చునని అధికారవర్గాలలో భావిస్తున్నారు. అట్లీ- జర్నలిస్టులుతో, మహాత్మా గాంధీ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, పండిత నెహ్రూ, జనాబ్ జిన్నాగార్లకు లేఖలు పంపకుండా ఆహ్వానాలు పంపుతాయి. డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీకి కూడా ఆహ్వానం అందవచ్చునని కొందరంటున్నారు.

ప్రజా పరిషత్తు ఏర్పడిన తర్వాత లండన్‌లో జరిగిన రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సు జయప్రదమవుతుందన్న దానిని ఎవరూ కాదనడం లేదు.

ఈలోగా పెథిక్ లారెన్స్, భారతదేశం తనపున రాయబారం వస్తున్న పార్లమెంటు సభ్యులను ఈవారం చివరలోగానీ, వచ్చేవారం మొదటిలోగానీ కలుసుకుంటారు.

అనధికార రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్సే మొదటిఅడుగు

భారతదేశానికి సంబంధించిన అనేక సమస్యల పరిష్కారానికి అనధికార రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్సు ఏర్పాటుచేయడమే మొదటిఅడుగు అని, వేవెల్ సంప్రతింపుల నిమిత్తమై వస్తున్న ఒక బ్రిటిష్ ఉద్యోగి అన్నట్లు అమెరికా అసోసియేటెడ్ ప్రెస్ ప్రతినిధి ఖేలీ దారూవాలా వ్రాశాడు.

ఆ రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్సులో, ఎన్నికలు అయినతర్వాత, 11 రాష్ట్రాల ప్రధానమంత్రులూ, అన్ని రాజకీయ, ఆర్థికసంఘాలప్రతినిధులూ పాల్గొనాలని ఆ ఉద్యోగి అన్నాడు. ఆ కాన్ఫరెన్సు నిత్యం జాతీయసమస్యలను చర్చిస్తూండాలి. ప్రజాప్రతినిధి పరిషత్తుకు అదిమొదటి అడుగు అవుతుందని ఆఉద్యోగిఅన్నాడు.

రెండుముఖ్యాంశాలు

ఇట్లాఉండగా భారతీయ నిపుణులు ఒకటి చెపుతున్నారు. ప్రజాప్రతినిధి పరిషత్తు విషయంలో బ్రిటిష్‌ప్రభుత్వం ఉద్దేశం ఎట్లాఉన్నప్పటికీ రెండు ముఖ్యాంశాలున్నాయి. ఒకటి- సంయుక్తనియోజకవర్గాలుండాలిగాని, ప్రత్యేకనియోజకవర్గము లుండరాదు. రెండు- ఆస్తిప్రసక్తి లేకుండా అందరికీ ఓటుచేసే హక్కుండాలి. ఆస్తిప్రసక్తివలన బ్రిటిష్‌యిండియాలోని 29 కోట్ల 20 లక్షల ప్రజలలో 3 కోట్లమందికే ఓటు చేయగలుగుతున్నారు.

సింగపూర్‌లో మిత్రసేనలప్రవేశం

శరణాగతిపత్రంపై ఉభయప్రతినిధుల సంతకాలు

రేడియో చెక్కుచెదరకుండా వశపడింది: పెట్రోల్ కర్మాగారాల విధ్వంసం

లండన్, సెప్టెంబరు 5:

బ్రిటిష్‌సేనలు, భారతసేనలు కలసి సింగపూరులో ఈ ఉదయం దిగినవని సింగపూర్ రేడియో ప్రకటించింది. పంజాబు రెజిమెంటుకు చెందిన ప్రథమపటాలం ముందు దిగిందని అమెరికన్ అసోసియేటెడ్‌ప్రెస్ విలేఖరివార్త.

లొంగదాటుషరతులకు ఖిన్నంగా జపానువారు పోర్ట్‌డిక్సన్‌లోని పెట్రోల్‌గిడ్డంగులను తగలబెట్టారనికూడా ఇదే విలేఖరి తెలియజేస్తున్నారు.

సింగపూర్‌రేడియోస్టేషన్ను చెక్కుచెదరకుండా మిత్రసేనలు వశపరుచుకున్నవి. బ్రహ్మాండమైన నౌకాదళంతో ప్రయాణంచేసి. బ్రిటిష్, భారతసేనలు సింగపూరులోదిగి పునరాక్రమణ ప్రారంభించినవి.

సింగపూర్ రేడియోస్టేషనులో ప్రధాననౌకాశ్రయాలలో ఒకటైన కాలాంకూడా భద్రంగా మిత్రసేనల చేజిక్కింది.

బ్రిటిష్ భారతసేనలు విమానాశ్రయంలో దిగగానే, జపాను ఆయుధపరికరాల గిడ్డంగి ప్రధానాధికారి మేజర్ జనరల్ మూకాజమా కారులోవచ్చి వారిని కలుసుకున్నాడు.

సింగపూరు లొంగుబాటుపత్రంపై సంతకాలు "సనెస్స్" అనే బ్రిటిష్ క్రూయిజరులో జరిగినవి. జపానువారు అమలుపరచిన శాసనాలన్నిటినీ మిత్రఅధికారులు రద్దుచేశారు. కర్ఫ్యూ ఉత్తర్వులు వారిఅయినవి.

సింగపూరులోని జపానువారందరు ఫుట్‌బాల్ ఆట స్థలంలో చేరవలసిందని ఉత్తర్వుచేశారు, కానింగ్ రేవులో పౌరులెవరూ ప్రవేశించరాదని మిత్రఅధికారులు ఆజ్ఞాపించారు.

లొంగుబాటు పత్రాలపై మాంట్‌బాటెన్ తరఫున లెఫ్టినెంట్ జనరల్ ఫిలిప్ క్రిస్టిన్సన్ సంతకం చేశాడు. సింగపూర్‌మీద జపానువారు 1942 ఫిబ్రవరి 15-వ తేదీన ఆక్రమించారు. తీవ్ర ప్రతిఘటనానంతరం లెఫ్టినెంట్ జనరల్ ఆర్థర్ పర్సివల్ ఆనాడు శత్రువుకు లొంగిపోవలసివచ్చింది.

సింగపూరులోని ప్రజలందరు తమకు జపానువారు ఇచ్చిన రేషన్ కార్డులను, నోట్లు బిళ్లలను, రిజిస్ట్రేషన్ దస్తావేజులను పదిలంగా వుంచవలసిందని మిత్ర అధికారులు కోరారు.

అవసరమైతే జపానువారితో యుద్ధం చేయడానికి సిద్ధపడే మిత్రసేనలు సింగపూరులో దిగినవి.

ఇటగాకి ఏడుపు

బ్రిటిష్ యుద్ధఓడ "సనెస్స్"లో లొంగుబాటు పత్రంపై సంతకాల తంతుకు పూర్వం ఎనిమిదిన్నర గంటల సేపు చర్చ జరిగింది. సింగపూర్‌లో జపాన్ నౌకాసేనాధిపతిగా వున్న జనరల్ ఇటగాకి, అడ్మిరల్ ఫుకుడోమ్ ఉభయులూ సంతకాలు పెట్టవచ్చేవరకి 'ఛారుసు' ఏకిచారని రాయిటర్ ప్రత్యేక విలేఖరి అలాన్ హంఫ్రీస్ వ్రాస్తున్నాడు. మిత్రరాజ్యాల తరఫున రియర్ అడ్మిరల్ స్వింటాన్ హాలెండ్, లెఫ్టినెంట్ జనరల్ క్రిస్టిన్‌సన్ ఉభయులూ సంతకాలు చేశారు.

సంతకాలు పెట్టవలసిందని అడగగానే జనరల్ ఇటగాకీ, గుడ్లు మిటుకరించి, పెదవులు బిగబట్టి, "సంతకం ఎడమవైపునుంచి కుడివైపుకు చేయవచ్చా ?" అని ప్రశ్నించాడు.

జపానువారు ఎడమనుంచి కుడివైపుకు వ్రాస్తారు. అందుకే సంతకం పూర్తిచేశాడు.

జపాను సేనానులపట్ల ప్రభుత్వసీట్లు లేనందున సంతకాల సమయంలో చిన్నచిక్కు ఏర్పడింది. పత్రం చివర ప్రత్యేకంగా ఒక గుర్తుపెట్టి ఈ చిక్కును తప్పించారు. పైన పేర్కొన్న ఇద్దరూ గాక ఇంకో ఏడుగురు బ్రిటిష్ ప్రతినిధుల సమక్షంలో సంతకాలు జరిగినవి.

సింగపూర్ జైళ్లలో శిబిరాలలో 15000 మంది భారతీయ ఖైదీలు వున్నారు. మిత్రసేనలు 1942 లో దాసోహమన్నప్పుడు 52,000 మంది భారతీయులు వుండేవారు.

జపానువారిని యెక్కడ ఖైదీలుగా వుంచడమనే ప్రశ్న వచ్చింది. జహోర్ ప్రాంతానికి తీసుకు పోదామనుకున్నారు. ఇంతలో తమకు నివాసస్థానాలను నిర్మించుకుంటున్నామని ఇటగాకీ అన్నాడు.

విశాఖ కలెక్టర్: సిండికేట్‌సభ్యత్వం

గుంటూరు, సెప్టెంబరు 3: గుంటూరు కలెక్టరు టి. భాస్కరరావునాయుడుగారి స్థానే విశాఖ కలెక్టరు యస్. జోసఫ్ రెడ్డిగారు ఆంధ్ర భూనివర్సిటి సిండికేట్‌లోను, ఆర్థిక సంఘంలోను సభ్యుడుగా గవర్నరుచేత నియమితులైనారు.

'బ్రిటన్ బెర్ముడా మాకు ఇవ్వాలి'

అమెరికా కాంగ్రెసు సభ్యుని సూచన

వాషింగ్టన్, సెప్టెంబర్ 5: యుద్ధము ముగిసినతరువాత అమెరికన్ కాంగ్రెసు నేడు మొదటిసారి సమావేశమైనది.

అట్లాంటిక్ సముద్రంలో బ్రిటన్ వలసరాజ్యమైన బెర్ముడాను అమెరికాకు దత్తము చేయవలసినదని కోరుతూ బ్రిటన్‌తో రాయబారములు జరుపవలెనని సమావేశములో ఒక సూచన ప్రతిపాదింపబడినది.

నౌకావ్యవహారములకును యుద్ధానంతర మిలిటరీ విధానమునకును ఏర్పరుపబడిన జాయింట్ కమిటీల సభ్యురాలు మైరేల్ జె. ప్రాట్లే ఈ సూచనను ప్రతిపాదించాడు. ఈబదలాయింపుకు బ్రిటన్ అయిష్టపడడానికి ఏమాత్రమూ అవకాశం లేదనిన్నీ, ఇది అమెరికా రక్షణకు అవశ్యకమనీ అతడు ఉద్ఘాటించాడు.

ఈసముద్రసంధిని అమెరికా వారుకోడానికి బ్రిటన్ ఒప్పుకున్నదనీ, బ్రిటిష్ సామ్రాజ్యంలోంచి బెర్ముడాను ఎన్నటికీ విడిచెయ్యమని బ్రిటన్ వలసరాజ్యాల కార్యదర్శి బెర్ముడా అసెంబ్లీకి తెలియజేశాడనీ, 1940 ఆగస్టులో బెర్ముడా గవర్నరు ప్రకటించాడు.

కమ్యూనిస్టు నాయకులతో చాంగ్‌కైషేక్ సంభాషణలు

ఇంకా రెండువారాలపాటు జరిగేసూచన

చుంగ్ కింగ్, సెప్టెంబరు 5: జనరలిస్సిమో చాంగ్‌కైషేక్, జనరల్ మావోత్సేటుంగ్‌నూ పరస్పరాభిప్రాయాలు తెలుసుకోడం పూర్తి అయిందనీ, ప్రత్యేక సమస్యలమీద సవివరంగా చర్చలు జరుగుతున్నాయనిన్నీ చైనావార్తా సంస్థ నేడు ప్రకటించినది.

జనరలిస్సిమో, జనరల్ మావోత్సేటుంగ్‌ను నిన్న తిరిగి సమావేశమైనారు.

నాయకులిద్దరు ఒక తాత్కాలిక సమాధానానికి వచ్చారు అన్న వార్త సత్యమా అసత్యమా అని చైనావార్తా మంత్రియైన డా॥ సి. కే. పూను నేడు ప్రశ్నింపగా అతడు సమాధాన మివ్వలేదు. ఈ వార్త అకాలంగా వచ్చింది అని మట్టుకు అతడు అన్నాడు. ఈ వాక్యానికి వివరంగా అర్థం చెప్పమని అడుగగా, నాయకులిద్దరు ఈ విషయాన్ని గోప్యంగా ఉంచదలచారనీ తాను మాట్లాడితే పరిస్థితులు మరింత చిక్కుపడవచ్చునని డా॥ పూ అన్నాడు.

డాక్టర్ పూ ఇంకా ఇలా చెప్పాడు: "సంభాషణ లింకా జరుగుతూనే ఉన్నై; ఇంతవరకు రెండుసార్లు సుదీర్ఘ సమావేశాలు జరిగినై. సంభాషణ 'లింకా రెండు వారాలపాటు జరుగవచ్చునని నా వ్యక్తిగతాభిప్రాయము." నాన్‌కింగ్‌లో జరుగనున్న 'లొంగుబాటు ఉత్సవం'లో పాల్గొనడానికి అమెరికా, బ్రిటన్, రష్యా, ఫ్రాంస్, ఆస్ట్రేలియా, కనడా, నెదర్లాండ్స్ ప్రతినిధులను జనరలిస్సిమో ఆహ్వానించాడని డా॥ పూ తెలియజేశాడు.

డా॥ పి. ఎచ్. చాంగ్ ఇలా అన్నాడు: "రాజ్యాంగ నిర్మాత ప్రభుత్వాన్ని త్వరలో స్థాపించవలెనని ప్రజలు, ప్రస్తుత ప్రభుత్వమూ కూడా వాంఛిస్తున్నారు.

నాకు తెలిసినంతవరకు ప్రభుత్వము నేషనల్ అసెంబ్లీని వాయిదా వేయగోరటం లేదు. జపానుతో చుంగ్‌కింగ్‌లోనే నేషనల్ అసెంబ్లీ సమావేశము కావచ్చును. 1946 వ సంవత్సరము ప్రవేశించక మునుపే ప్రభుత్వముయొక్క పరిపాలక శాఖను నాంకింగ్‌కు బదిలీ చేద్దామని అనుకుంటున్నారు."

సార్వజనిక నియోజనాధికారము

రాబోవు ఎన్నికలలో కాంగ్రెసువారు కోరెదరు

శ్రీనగరు, సెప్టెంబర్ 5: రాబోవు ఎన్నికలలో, పరిమితమగు నియోజనాధికారమునకు సంబంధించిన సమస్యను గూర్చియు, ముఖ్యముగా కేంద్రశాసన సభ్యుల నెన్నుకొనుటలో సంకుచితము చేయబడిన నియోజనాధికారమును గూర్చియు పూనా కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీవారు చర్చించెదరని తెలియుచున్నది.

కాంగ్రెసువారు, వయస్సువచ్చినవారందరికీ వోటింగు అధికారము, లేదా దానికి దగ్గరగానుండు యేదేని ఒకపద్ధతిని కోరెదరని కాంగ్రెస్ మహాసభాధ్యక్షుతోనూ, వర్కింగ్‌కమిటీ సభ్యులు అతఫాలీగారితోను సంభాషించుటవల్ల తెలియవచ్చెను. నియోజనాధికారముయొక్క వ్యాప్తిని విస్తరింపజేయ ప్రభుత్వమువారంగీకరించి, తదనుసరణముగా క్రొత్త వోటర్ల పట్టికలను తయారుచేయు నెడల స్వల్పకాలము ఎన్నికలను వాయిదా వేయుటకు కాంగ్రెసువారు అభ్యంతరము చెప్పరు.

క్రొత్తగా నెన్నుకొనబడిన శాసనసభలు భారతదేశ భవిష్యత్తుకు సంబంధించిన ప్రధాన సమస్యల ననేకమును నిర్ణయింపవలసిన సమయమున వోటర్లు కాదగిన అనేక లక్షలమందిని పరిగణింపకుండుట కేవలము అన్యాయమని కాంగ్రెస్ నాయకులు వాదించుచున్నారు. ప్రజాసత్తాక ప్రభుత్వసూత్రముల ననుసరించి వీరు దేశము నెదుర్కొనుచున్న ముఖ్య జాతీయ సమస్యలపై అభిప్రాయము తెలియచ్చు హక్కులిగియున్నారని చెప్పుచున్నారు. ఇట్టివారందరికి ఓటింగు అధికారము చేకూర్చవలెనని ఒక్క కాంగ్రెసువారు మాత్రము 25 సంవత్సరములకు పైగా ఒత్తిడి చేయుచున్నారని అనుచున్నారు.

కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ కాంగ్రెసువారి ఎన్నికల విజ్ఞప్తిని తయారుచేసి అ. భా. కాం. కమిటీ యెదుట నుంచెదరని గూడ తెలియుచున్నది. స్వయం నిర్ణయాధికార సమస్య విషయమై మహమ్మదీయుల అనుమానములను తొలగించుటకు సర్వ ప్రయత్నములు గావింపబడును. (అ. ప్రె.)

జపాన్ ప్రతిఘటన

రంగూన్, సెప్టెంబరు 5: బర్మాలో నెదురుగా అక్కడక్కడ జపానువారు ప్రతిఘటన సాగిస్తూనేవున్నారు. ముఖ్యంగా టాంగూకు ఉత్తరంగా ఈ ప్రతిఘటన సాగుతున్నది. జపాను లొంగిపోయిందనే వర్తమానాన్ని కరపత్రాల ద్వారా ఆ శత్రుసేనలకు మిత్ర అధికారులు అందజేస్తున్నారు. లొంగిపోవలసిందని కోరగానే జపానుసైనికులు మిత్రసైన్యాలపై తుపాకులు కాల్చారని తెలుస్తున్నది. అక్కడక్కడవున్న జపానువారికి లొంగుబాటు కబురు అందజేయడం కష్టసాధ్యంగా పరిణమించింది.

"ఏటంబాంబు పడకపూర్వమే జపాను దాదాపు ఓడిపోయింది"

జపాను పతన హేతువులు:

పార్లమెంటులో ప్రధాని హిగాషికునీ ప్రసంగం

లండన్, సెప్టెంబరు 5: పార్లమెంటులో ప్రధాని హిగాషికునీ, ఏ పరిస్థితులలో జపాను లొంగిపోయిందీ తెలియజేస్తు ఈ విధంగా ప్రసంగించాడని జపాను న్యూస్ ఏజెన్సీ తెలుపుతున్నది:

"హిరోషిమాపై ఏటంబాంబు పడకపూర్వమే, మిత్రి విమానదాడుల ఫలితంగానూ, సముద్రమార్గాల దిగ్బంధంవల్లా, జపాను ఇంచుమించు ఓడిపోయిందే. జపాన్ సేనలను చైనాలో, కొరియాలో నుంచి ఉపసంహరించుకోవలసిన పరిస్థితి ఎప్పుడు ఏర్పడిందో, అప్పటినుంచే, యుద్ధగమనం మిత్రరాజ్యాలకు అనుకూలంగా పరిణమించింది. ఈ సంవత్సరం వసంత ఋతువులో అధిగమించడానికి వీల్లేని ప్రతిబంధకాలు ఏర్పడినవి. దేశంలో యుద్ధంవల్ల అందరూ విసిగి వేసారి, అలసిపోయినట్లు చిహ్నాలు స్పష్టంగా కనిపించసాగినవి.... ఉత్పత్తి క్షీణించి పోయింది. దాన్ని పునరుద్ధరించడానికి వీలులేక పోయింది. ముఖ్యంగా ఉక్కు ఉత్పత్తి యుద్ధానికి పూర్వం వున్న దానిలో నాల్గో వంతుకు పడిపోయింది. పెట్రోలు బాగా తగ్గింది. వీటన్నటివల్లా యుద్ధం సాగించడానికి ప్రాతికూల్యం ఏర్పడింది..... ఓకినావా దీవిని కోల్పోవడంతో, మిత్ర విమాన బలాల విజృంభణ ఎక్కువైంది. చైనాలో రహదారి సౌకర్యాలు ప్రమాద భరితమైపోయినవి. మన విమాన నౌకాబలాలు విపరీతంగా నష్టపడసాగినవి. ధూతలదళాలు ప్రతిఘటించి ప్రయోజనం లేకపోయింది. మిత్రవిమాన దాడుల ఫలితంగా 2,500,000 ఇళ్లు దగ్ధమైపోయినవి. దాదాపు ఒక కోటిమంది జపాను ప్రజలు యుద్ధంవల్ల నిరాశ్రయులయ్యారు. దేశంలో 25 లక్షల ఇళ్లు బుగ్గిపాలయి అయిపోయినవి.

విశాల ప్రాచ్య ఆసియాలోని వివిధ రంగాలకు చెందిన సేనలను స్వదేశానికి చేర్చడమనేది అతిజటిలమైన సమస్యగా నున్నది. ఇది కొనసాగడానికి చాలాకాలం పట్టవచ్చు. త్వరలో సుప్రీంగా యుద్ధాత్పూర్వ పరిస్థితులలో పడతామని ఆశిస్తే పొరబాటుపడుచున్నట్లే చెప్పవలసి వుంటుంది. దగ్ధమైపోయిన ఇళ్లను తిరిగి నిర్మించడంకూడా పెద్ద సమస్యే.

ప్రభుత్వ చర్యలు ఫలించకపోయినా ప్రజలు తమమనోనిచ్చిరాన్ని సంకల్పాన్ని విడనాడినూ, బ్రహ్మాండమైన ఇన్‌ఫ్లేషన్ ప్రమాదాన్ని ఎదుర్కొనవలసి వస్తుంది, నిరుద్యోగ సమస్యను కూడా బహు నిపుణతతో పరిష్కరించవలసి వుంటుంది."

సతారాలో నెహ్రూ పర్యటనం

స్థితిగతులను స్వయంగా తెలుసుకునే ఉద్దేశం

("ఆంధ్రపత్రిక" ప్రత్యేక విలేఖరి)

పూనా, సెప్టెంబరు 6: పండిత జవాహర్‌లాల్ నెహ్రూ వర్కింగుకమిటీ సమావేశానికి ఇక్కడికి వచ్చినప్పుడు ఆయనను సతారాజిల్లా తీసుకువెళ్లడానికి స్థానిక కాంగ్రెస్‌వారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందువల్ల నెహ్రూ సతారాజిల్లాలోని పరిస్థితులను స్వయంగా గమనించి తెలుసుకునే అవకాశంకలుగుతుంది. నెహ్రూ రెండు రోజులు జిల్లాఅంతటా సంచారంచేసి, గ్రామస్థులను కలుసుకుని అమాయకులైన గ్రామస్థులనుపోలీసువారు పెట్టినబాధలు తెలుసుకుంటారు.

ఇప్పుడు అనుకుంటున్నదాన్నిబట్టి నెహ్రూ 16-వ తేదీ పొద్దున సతారా జిల్లా 17 సాయంత్రం తిరిగివస్తారని తెలుస్తోంది.

సతారా రహస్యోద్యమ నాయకుని అరెస్టు

పూనా, సెప్టెంబరు 5: సతారాజిల్లా కరన్ తాలూకాలో రహస్యంగా రాజకీయ కార్యకలాపములు సాగించువారి 'సర్వసేనాధిపతి' యని చెప్పబడుచున్న కేశవగోంకర్ వైద్య అనే లక్ష్మణశాస్త్రి కిల్కర్ణీ సోమవారమునాడు పోలీసులచే అరెస్టు గావింపబడెను. ఈతడు 1942 సం॥ము నుండి తప్పించుకొని తిరుగుచుండెను. ఈతని అరెస్టుకు తోడ్పడినవారికి 3 వేల రూపాయల బహుమానము ప్రకటింపబడియుండెను. లక్ష్మణశాస్త్రి కిలకరిణీకరణ్ తాలూకా హింగోల్ గ్రామములో ఒక యింటిలో దాగుకొనియుండగా ఒక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు ఆ యింటిని ముట్టడించి, ఆతని అరెస్టు చేసెనని తెలియుచున్నది. (అ. ప్రె)

బ్రిటిష్ నావికుల ఖాళీ

టోకియో, సెప్టెంబరు 5: వారంరోజు క్రితం అమెరికన్ సేనలతో యోకోసుకా వద్ద దిగిన బ్రిటిషునావికులు ఈరోజు తమ తమ ఓడలకు ఖాళీచేసి వెళ్లుతున్నారని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు. టోకియోప్రాంతమంతా పూర్తిగా అమెరికనుల ఆక్రమణకిందనే వుంటుంది. టోకియో ఆఖారంలోవున్న బ్రిటిష్ నౌకలను ఇక యుద్ధఖైదీలమార్పుకుఉపయోగిస్తారు.

20 ఏళ్లపాటు?

జపానును మిత్రసేనలు 20 సంవత్సరాల పాటు ఆక్రమించవచ్చునని వాషింగ్టన్ నుంచి వచ్చిన ఒకవార్త తెలుపుచున్నది.

సంతాన ప్రదాయిని
మందు- ఖరీదు రూ. 3 లు మాత్రమే
వివాహం విన తర్వాత చాలాకాలం వరకు బిడ్డలుకలుగని స్త్రీలు మా మందును వరసగా రోజురాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8 వ రాత్రినుండి నియమం అక్కరలేదు.
ఈ మందు చేలమంది స్త్రీలకు సంతానభిక్షపెట్టింది.
ఒక "ప్రెగ్నాల్" సీసాలో 7మోతాదులుండును.
వెల రు. 2/8/- పోస్టేజి రు 0-9-0 వేరు.
ఆర్డర్లను యీ దిగువ అడ్రసుకు పంపుకోండి:—
లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
పి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 1 (2-30)
LADY DOCTOR, ZENANA DAWA KHANA.
C. D. T. Post Box 34, DELHI.

దేవునివద్దనుండి ప్రత్యక్ష సహాయము
డా॥ డివైన్
మీ రహస్య సమస్యకు సరైన సమాధానములను, మీ నపుంసకత్వము, జీవితంలోగములకు ఇతరమగు అన్నిబాధలకును కారణమును, నివారణములను, కనపడకుండిన బంధువులను మరి ప్రస్తుతపు ఆప్తులను మీకంట్లతోనే స్ఫటికము (Crystal)లో చూచునట్లు డాక్టర్ డివైన్ చేయగలరు.
డా॥ డివైన్‌గారికి సాముద్రికము, జ్యోతిషము, అధ్యాత్మికము(Spiritualism)నందును దనిపోయినవారితో మాట్లాడుటలోను సంపూర్ణ పాండిత్యము కలదు.
మీ వివాహసంబంధములు, సంతానము, మీరు పడుచున్నవి. మీ ఆర్థిక, వైవాహిక, కుటుంబాభివృద్ధులను, గ్రహదోషములను అన్ని ఇతరభాగాలను వివరించగలరు.
ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయవలెను.
సంప్రతించు వేళలు: ఉదయం 10 గం॥ మొదలు మ॥ 1 వరకు. సా॥ 3 మొదలు 7 వరకు.
డాక్టర్ డివైన్,
క్లారెన్సు హోటల్, రండల్స్‌రోడ్, మద్రాసు.

ప్రకటన

సర్వారావుపేటలో మా ఆంధ్ర పత్రిక, సువర్తమానాలు, భారతి పత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు శ్రీ కె. సి. సుబ్రహ్మణ్యం గారిని శ్రీ సి. శ్రీరామ మూర్తిగారి స్థానే మా న్యూస్ ఏజంటుగా 6-9-1945 నుండి నియమించినారు.

మే నే జ రు.

గంటల పంచాంగం

పార్థివ సం॥ భాద్రపద శు॥ ప్రథమ 1945 సం॥ సెప్టెంబరు 7 శుక్రవారం శు॥ ప్రతి 8-4 ఉత్త ఉ 7-43 వర్జ్యం ప 8-30 మొ 5-13 కు.

శు॥ద్వితీయ సెప్టెంబరు 8 శనివారం శ॥ స్వా రా 9-28 ఉత్త ప 9-35 వర్జ్యం సా 6-45 మొ 8-30 కు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ భాద్రపద శు॥ ప్రథమ శుక్రవారము

రైళ్లు

యుద్ధావసరములనుబట్టి ప్రజా వసరములకు కలిగిన అవరోధము లనేకము సంగ్రామ సమాప్తితో అంతరించిపోవునని తలచుట స్వాభావికము. యుద్ధము నిలిచిన మరునాడే బ్రహ్మాండమైన ఈ మార్పు జరుగక పోవచ్చును, కాని ఆనాటినుండి అత్యంతవేగముతో ఈ కార్యమును నిర్వహింపవలసి యున్నది.

అలా జరుగవలసిన వాటిలో అన్ని రకముల ప్రయాణ సౌకర్యములను యథాస్థితికి తెచ్చుట, అత్యవసరమైనది. గడచిన మూడేండ్లుగా రైలుప్రయాణముగాని, బస్సుప్రయాణముగాని ఎంత కష్టభూయిష్ఠమైనదో వేరుగ చెప్పనవసరము లేదు. పల్లెలలో నేమి, పట్టణములలో నేమి అది ప్రతి వ్యక్తికి నిత్యానుభవములో నున్నది. ప్రయాణమన్న బెదురుపుట్టినది. మోటారు బస్సుకుగాని రైలుకు గాని టిక్కెట్టు దొరకుట ఒకఎత్తు. అది దొరికిన మీదట వాటిలో ఎక్కగలుగుట మరొక ఎత్తు. బృహస్పతిబుద్ధి, భీముని బలము ఈ రెంటితోపాటు, సల్లబజారులో ఖర్చుపెట్టగల డబ్బు ఉన్నగాని, ప్రయాణమగునది ఒక పట్టున సాధ్యముకాదు. అత్యవసరమైతేనే ప్రయాణం చెయ్యండి అన్న రైల్వేవారి ప్రచార హెచ్చరికలతో ప్రసక్తి లేకనే ప్రజలలో ప్రయాణ ఇచ్ఛ తగ్గిపోయినది.

జపాను యుద్ధ విజయానంతరము, యుద్ధ రవాణాసమ్యద్దు, సర్ ఆర్థర్ గ్రీఫిత్స్‌గారు మాట్లాడుచూ రైలు ప్రయాణావకాశములు, సదుపాయములు ఎక్కువ చేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవనీ, అలా చేయవలసినదిగా ప్రజలు కోరుట న్యాయమేనని చెప్పిరి. ఇంతవరకు కలిగిన ఇబ్బందులను ప్రజలు అత్యంత ఓర్పుతో భరించినందుకు వారిని పొగడిరి.

ప్రయాణీకులకు సౌకర్యములను ఎక్కువచేసి, ప్రయాణమును భాగ్యప్రదమొనర్చుటనన్న ముఖ్యముగా ప్రయాణావకాశములు ఎక్కువచేయుట తక్షణము జరుగవలసియున్నది. దీనికి ఈ మధ్య నిలిపివేసిన రైళ్లను పునరుద్ధరణ చేయుట అత్యవసరము. ఈ విషయమును సంబంధించి ఎస్. ఐ. ఆర్. రైల్వేవారు ఇదివరలో నిలిపివేసిన రెండు ప్యాసెంజరు రైళ్లను తిరిగి వచ్చేనెల మొదటి తేదీనుండి నడుపనిశ్చయించియుండవచ్చును. ఇందుకు వారికి అభినందింపవలయును.

దాని ఇచ్ఛ విధముగ ఎమ్. ఎస్. ఎమ్. రైల్వేవారు ఎందుకు నిర్ణయించలేదో తెలియదు. నిజమునకు, తూర్పుకోస్తా మార్గమున ఈ అవసరము ఏమాత్రమును తక్కువ కాదు. మీదుమిక్కిలి అవసరమనికూడ చెప్పవలసి యున్నది. సాధారణ పరిస్థితులందే ఈ ప్రాంతమున దక్షిణ ప్రాంతముకన్న తక్కువ సంఖ్య రైళ్లు నడుచుచుండెడివి. యుద్ధ ఒత్తిడి వల్ల ఈ రైళ్లలో సామాన్య ప్రజకు ప్రవేశము తగ్గినది. ఉల్లాలలో అనేక స్థానిక రైలుబండ్లు నిలిపివేయబడినవి. ఈ పరిస్థితిని గమనించి రైల్వేబోర్డువారు మదరాసునుండి ఆంధ్రజిల్లాలకు పోవు రైళ్లసంఖ్యను స్థానికముగా నడచు రైళ్ల సంఖ్యను కూడ అక్టోబరు నుండి ఎక్కువ చేయవలెనని కోరుచున్నాము.

దీనితోపాటు రైళ్లు బయలు దేరువేళ కూడ మార్చవలసి యున్నది. ముఖ్యమైన రైళ్లు దాదాపు అన్నీ అన్నిచోట్ల ఎటూ కాని అసౌకర్య సమయములో బయలుదేరుచున్నవి. దీనికితోడుగ క్రొత్తవైము మూలమున ఇబ్బంది మరీ ఎక్కువవుచున్నది. ప్రయాణములను తగ్గించు ఉద్దేశముతో బయలు దేరు వేళను ఈ విధముగ నిర్ణయించిరేమో తెలియదు. యుద్ధము అయిపోయినది కాబట్టి ప్రభుత్వమువారు సూర్యోదయ అస్తమయములనుబట్టి పూర్వకాలమునే అనుసరించెదరనీ, దానితో పాటు రైళ్లు బయలుదేరుకాలము కూడ పూర్వవిధముగా నవరింపబడునని ఆశించుచున్నాము.

యుద్ధానంతర రైల్వే నిర్మాణ కార్యక్రమము ఏ విధముగ నుండునో తెలియదు. అనేకప్రాంతములలో నూతన మార్గములను నిర్మించవలసియున్నది. భారతఆర్థిక వ్యవస్థకు వెన్నెముక యయిన గ్రామసీమలు ఆర్థికముగ అభివృద్ధి చెందవలెనన్న దేశములో రవాణాసౌకర్యములు ఎక్కువ కావలెనని పండితులైనవారందరూ అంగీకరించి యుండిరి. ఆర్థికాభివృద్ధికే గాక విజ్ఞానాభివృద్ధికి ప్రజలలో ఏకీభావ మేర్పడుటకు కూడ రాకపోకల సౌకర్యములు ఎక్కువవుట అవసరము. రాయలసీమ, ఉత్తర జిల్లాలవారికి ప్రస్తుతముగల దూరభావము, ఎక్కువ రాకపోకలు లేకపోవుటయె కారణము. ఈ భావముతోనే ఆంధ్రులు చిరకాలముగ ఒంగోలు, కడప, చిత్తూరు కోలారు జిల్లాలను కలుపుటకు గాను, ఒంగోలునుండి, కనిగిరి, బద్వేలు, కడప, రాయచోటి మదనపల్లి శ్రీనివాసపురములకు మీదుగ కొత్తరైలు మార్గము నిర్మించి మైసూరు సంస్థానమునకు కలుపవలెనని కోరుచున్నారు. గత సంవత్సరము ఒంగోలులో బహిరంగసభలో దానిని గురించిన తీర్మానము చేయబడినది. అదే కాలములో, కడపనుండి సంద్యాలకు, బెంగుళూరుకు కొత్త మార్గములు నిర్మించవలెనని యుద్ధానంతర పునర్నిర్మాణ కార్యక్రమమునుగురించి, ఆలోచించిన కడపజిల్లా అధికారులు సమావేశములో సూచన చేయబడినది. ఈ పండుమార్గములు నిర్మాణమును రైల్వేవారు తమ భవిష్యత్ కార్యక్రమములో చేర్చవలసని కోరుచున్నాము. ఆంధ్రసంస్థలు కూడ అవసరమైనచో ఆందోళన చేయుదమనుగాక.

బ్రిటిష్-ఇండియన్ జాయంటు వ్యాపారం

కొత్త ఏర్పాట్లు చేసికోబడినవి

బొంబాయి, సెప్టెంబరు 6: మోటారు కార్లు, విమానాలు, రేడియో పెట్టెలు, తదితరములైన సామగ్రులు ఇండియాలో తయారుచేయుటకై ఇంగ్లాండులోని బ్రిటిష్ కంపెనీలు ఇండియాలోని భారతీయ వ్యాపారపు కంపెనీలకు సహాయం చేస్తారు. పెట్టుబడి ద్రవ్యంకూడా యిస్తారు. అదేవిధంగా తమకు పెట్టుబడి పెట్టి తోడ్పడిన బ్రిటిష్ వ్యాపార సంస్థలతో ఇటీవల భారతీయ వ్యాపార సంస్థలు జాయంటుగా చేరి, ఇంగ్లాండులో వారు చేసే వ్యాపారానికి తోడ్పడగలవు. యీ విధంగా కొన్ని బ్రిటిష్ వ్యాపార సంస్థలున్నూ కొన్ని యిండియన్ వ్యాపార సంస్థలున్నూ చేరి ఇకముందు జాయంటు వ్యాపారం చేయుటకు ఏర్పాట్లు చేసికొన్నవని తెలియుచున్నవి.

ముస్లిం లీగు ఎన్నికల ప్రచారం

లాహోర్, సెప్టెంబరు 5: ముస్లిం లీగు ప్రధాన కార్యదర్శి నజ్జాదా లియాకత్ ఆలీఖాన్, లీగు కార్యాచరణ సంఘాధ్యక్షుడు నవాబ్ ముహమ్మద్ ఇస్మాయిల్ ఖాన్, లీగు వర్కింగ్ కమిటీ సభ్యుడు చౌదరీ ఖాలీకుజ్జమాన్ ఇవ్వాళ పొద్దున ఈ వూరు మీరుగా కరాచీ వెళ్ళారు. అక్కడ లీగు జనాభా బిన్నాను కలుసుకుంటారు. వీరిని చూడడానికి పంజాబు ముస్లింలీగర్లు, విద్యార్థులూ చాలమంది స్టేషన్‌కువచ్చారు.

ఇన్ పండగ అవడంతోడనే లీగు వర్కింగ్ కమిటీ సభ్యుల ఎన్నికల ప్రచారాన్ని దేశం నలుమూలలా సంచారం చేస్తారని నవాబ్జాదా లియాకత్ ఆలీఖాన్ పత్రికలవారితో అన్నాడు.

పంజాబ్ ముస్లిం విద్యార్థి ఫెడరేషన్ ప్రతినిధులతో మాట్లాడుతూ, లీగు పూర్వకాలంవారికోసం పనిచేయడం చేదనీ, ముస్లిముల ప్రాప్యం చేరడంలో విద్యార్థుల పాత్ర తమకు అగత్యమనీ విద్యార్థులు తమకు ఆసరాగా ఉండాలనీ, ఆయన అన్నాడు.

వయోజనులందరికి వోటింగు అధికారము

లాహోరు, సెప్టెంబరు 5: దేశమునందలి వయోజనుల కందరికిని వోటింగు అధికార మొసంగవలెననికోరు కేబినెట్ రాయబారానికి పంజాబు ఎసెంబ్లీ ముస్లిం లీగు సభ్యులార్గురు నూంబాట్ నవాబ్ నాయకత్వమున ఇండియామంత్రికి పంపియున్నారు. "రాబోవు ఎన్నికలు 40 కోట్ల భారతీయుల భవిష్యత్తును అనేక దశాబ్దములవరకు నిర్ణయింపగలవు. ప్రస్తుత సంక్షుభిత నియోజనాధికారము నాధారము చేసికొని ఎన్నికలను ఆదరాబాదరా జరుపవలదని ప్రార్థించుచున్నాము. కోటానుకోట్ల భారతప్రజలు తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకొనవలసినటకుగాను సార్వజనికమగు వయోజన నియోజనాధికారము ప్రస్తుత సమయమున అవసరమైయున్నది. అని కేవలువారు తలలు కలరు. అ. ప్రె.

దివాన్‌సింగు నిరశనవ్రతము మరణము

విచారణ పూర్తియైనది

జైపూరు, సెప్టెంబరు 4: రాజకీయ ఖైదీయగు దివాన్‌సింగు ఇజ్జత్‌నగర్ సెంట్రల్ జైలులో నిరశన వ్రతము జరిపి తత్ఫలితముగా ఆగస్టు 23 తేదీన మరణించియుండెను. దివాన్‌సింగు ఉపవాసము చేయుటకు కారణమేమో, ఎందువల్ల అతడు మరణించెనో విచారింపవలసినదని సంకల్పించి ప్రభుత్వమువారు ఉత్తరువు గావించి యుండిరి. ఈ ఉత్తరువు ననుసరించి కమిషనరు సయ్యద్ జఫీర్ బి. సి. ఎస్. గారు, విచారణ జరిపెను. ఈ విచారణ పూర్తియైనది. రేపు వారు ప్రభుత్వమువారికి నివేదిక సమర్పించెదరు. విచారణ సందర్భంలో జరిగినదని, అధికారులు, కొంతమంది ఖైదీలతో సహా ఆగస్టు నాడు విచారింపబడిరని, సెరసాలల ఇన్‌స్పెక్టరు జనరలు కర్నల్ పెల్‌గారు విచారణ సమయమున హాజరుగా వుండిరని తెలియుచున్నది. (అ. ప్రె.)

డా॥ పట్టాభి 65 జన్మోత్సవం

బందరు, సెప్టెంబరు 5: డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి పోలీసు జిల్లా కాంగ్రెసు మండిరం నిర్మించిన్నీ, 65 లక్షల గజాల నూలును సమర్పించిన్నీ పట్టాభిగారి 65 వ జన్మోత్సవము జరుపుటకు తూర్పుకృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘమువారు పల్లగట్టేని రామచంద్రయ్యగారి అధ్యక్షతన సేకర్కడ సమావేశమై తీర్మానించారు. ప్రతిపాదనలు శ్రీ సుభాషచంద్రబోస్, కట్టుబర్తి, మట్టూరి కృష్ణమూర్తి ప్రభృతులకు స్మరించి పరామర్శ తీర్మానాలు చేశారు. ప్రజలలో నున్న రాజకీయ ఖైదీలను విడుదల చేయవలెనని తీర్మానించారు.

బందరు, సెప్టెంబరు 5: ఆంధ్రాకాంగ్రెసు కార్యవర్గసభ్యులు డా॥ పట్టాభిగారు 10 వ తేదీన బయలుదేరి వెళ్లదరు.

వంగదేశములో మరియొక క్షామము

ఇండియా మంత్రికి డా॥ బెనర్జీ విజ్ఞప్తి

కలకత్తా, సెప్టెంబరు 5: బెంగాలులో మరియొక క్షామము రాకుండ వెంటనే చర్యలు గైకొనవలెనని కోరుచు కేంద్ర ఎసెంబ్లీ నేషనలిస్టుపార్టీ నాయకుడును, కలకత్తా ఇండియన్ అసోసియేషను అధ్యక్షులును అగు డా॥ పి. యన్. బెనర్జీగారు ఇండియా మంత్రికి ఈ క్రింది టెలివార్త పంపిరి: "బెంగాలువంటి ఆహారపరిస్థితులు ప్రజలకు అపరిమితమగు ఆందోళన కలిగించుచున్నవి. తొలిపైరు (ఆస్ పైరు) వర్షాభావమువల్లను, వరదల వల్లను చాలవరకు నాశనమైపోయినది. ప్రధాన పైరు (అమన్ పైరు) సరిగా పండు అవకాశము కనిపించుటలేదు. నిలువచేయుటకు సరియైన యేర్పాట్లు లేకపోవుటచేత చాలా ఆహారధాన్యములు చెడిపోయినవి. ఆకలిగొన్న అగ్రగణంబరులు కలకత్తానగరములోనికి ప్రవేశించుట యిదివరకే ప్రారంభమైనది. 1943 సంలోను నాటి చిహ్నములు కనబడుచున్నవి. మరియొక క్షామమును నివారించుటకు వెంటనే చర్యలు గైకొనుటవసరము."

పైరు నష్టమైనట్లు వార్తలు

కలకత్తా, సెప్టెంబరు 5: వరదలు విపరీతవానలు, లేదా వర్షాభావంవల్ల వరి పైరుకు విపరీతనష్టం కలిగినట్లు వంగదేశము నందలి వివిధ జిల్లాలనుండి అధికారరిత్యా వార్తలు వచ్చినవి. బంకురా జిల్లాలో అనేక భాగములయందు బియ్యపు స్థితి చాల విషమముగానున్నది. గ్రామములనుండి బంకురా పట్టణమునకు కుప్పించి నవారసేకులు వచ్చుచున్నారు. గత శనివారము గొప్ప జనసమూహం మెకటి జిల్లా మేజిస్ట్రేటు బంగళా ఆవరణలో సమావేశమై ఆహారములేకుండా సాయంత్రము వరకు వేచియుండిరి. నాయకులు జిల్లా మేజిస్ట్రేటును సందర్శించి స్థితిగతు లెంత దుర్భరముగా నున్నవో ఆయనకు తెలిపి బియ్యం సరఫరాకు వెంటనే యేర్పాట్లు చేయవలెనని కోరిరి.

జత దేవతులకు బాడుగ

రాంచి, సెప్టెంబరు 4: రాంచిపట్నము నుంచి ప్రకటనము అవుతూఉన్న "సెంటినల్" అనే పత్రికలో "ఒకజత ధోవతులు బాడిగకు కావలెను" అని ఒకరు అవ్వర్తయిజు చేసినారు. ఆ ధోవతుల ఖరీదు ఎంతో అంతమొత్తమూ ధరావతు కట్టేట్లున్నూ వారానికి రెండుఅణాల చొప్పున ముందుగా బాడిగ ఇచ్చేట్లున్నూ ఆ ధోవతులను ఉతికించుకోడానికి మొదలయిన వాటికి అయ్యేఖర్చుల నన్నిటిని తానే భరించేటట్లున్నూ ఆ ధోవతులు చిరిగిపోతే అందుకుఅయ్యే నష్టాన్ని తానే భరించేట్లున్నూ ఆ ప్రకటనచేసిన అతడు ఆ ప్రకటనలో తెలియజేసినాడు.

మదామ్ చియాంగ్ రాజభవన ప్రవేశము

నంకింగ్, సెప్టెంబరు 5: మదామ్ చియాంగ్ కైషేక్ కలకత్తానుంచి విమానములో ఈ రోజు ఉదయము నంకింగ్ చేరింది. న్యూయార్కు నుంచి ఆమె వచ్చింది. జనరలిస్సిమో చియాంగ్ కైషేక్ ఆమెను కలుసుకొన్నాడు.

సంవత్సరము అయిన తరువాత ఆమె చైనా రాజధాని చేరింది. పసిఫిక్ అమెరికాలోనూ యుద్ధానంతర స్టేట్సులోనూ రోగనివారణ కోసము ఆమె ఈ సంవత్సరమున్నూ గడిపింది. ఆమె ఇప్పుడు బాగా కోలుకొన్నది. ఆమె చాలా సంతోషముగా ఉందని విమానములో నుంచి దిగినప్పుడు ఒకరు రిమార్కు చేశారు.

సంవత్సరమైనతరువాత తిరిగి ఈరాత్రి చియాంగ్ కైషేక్ దంపతులు విమానాశ్రయములో కలుసుకొన్నారు.

మదామ్ చియాంగ్ విమానంలో నుంచి దిగగానే చియాంగ్ ఆమెను కారులో ఎక్కించుకొని రాజభవనానికి తీసుకొని పోయినాడు.

ఆమె కొద్దిమంది సౌకరులతో అమెరికా నుంచి వచ్చింది.

బర్తలు బతికేవున్నందున పునర్వివాహాల రద్దు!

న్యూయార్కు, సెప్టెంబరు 5: సైన్యములో చేరిన తమ భర్తల విషయము అతీగతీ తెలియక, చనిపోయి ఉంటారనే ఉద్దేశంతో పునర్వివాహాలు చేసుకున్న అందరు స్త్రీలు, ఇప్పుడు తమ భర్తలు బతికే ఉన్నారని తెలిసినందున ఆ పునర్వివాహాలను రద్దుచేసుకుంటున్నారు. ఇటువంటివి ఇప్పటివరకూ నాలుగు కేసులు తెలియవచ్చాయి.

కాగితం కంట్రోలు అర్డరు సవరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5: 1944 సం. కాగితం కంట్రోలు అర్డరుప్రకారం వ్యాపారినకు ఎక్కువపరిమితి కాగితపు సామానులలో అన్నిరకాల అట్టలను మినహాయిస్తూ ఒక సవరణ యీవారం యిండియా గెజెట్‌లో ప్రకటింపబడును. (అ. ప్రె.)

ఫ్రాంకో సెదుర్కొన్న నాలుగు సమస్యలు

మాడ్రిడ్, సెప్టెంబరు 6: స్పానిష్ మంత్రివర్గము ఈ వారాంతాన మాడ్రిడ్‌లో సమావేశమౌతుందని అనుకొంటున్నారు. నాలుగు క్లిష్టసమస్యల విషయమై మంత్రివర్గ మాలోచించవలసియున్నది.

(I) ఆత్మగౌరవం భంగం కాకుండా ఏ విధంగా టాంజియరును విడిచిపెట్టాలి.

(II) మెక్సికోలో ఇటీవల ఏర్పాటైన స్పానిష్ రిపబ్లిక్ ప్రభుత్వమును పెడ ఏ పైభరి నవలంబించాలి.

(III) దేశంలో రాచరికం స్థాపించడమా?

(IV) స్పెయిన్‌లో జర్మనుల కిస్తున్న సౌకర్యాల విషయమై అసమ్మతిని ప్రకటిస్తూ మిత్రరాజ్యాలు చేస్తున్న ఒత్తిడి. జనరల్ ఫ్రాంకో గెలీషియాలోని తన వేసంగి భవనంలో ఈ సమస్యల గూర్చి తీవ్రంగా ఆలోచిస్తున్నాడనటం నిస్సందేహము. వెంటనే మాడ్రిడ్‌కు తిరిగివచ్చి ఫ్రాంకో తన నిర్ణయాలను అమలుజరుపవచ్చును.

బ్రిటన్‌కు అమెరికా ఆర్థిక సాయము

వాషింగటన్, సెప్టెంబరు 5: యుద్ధము నుంచి శాంతి సమకూడే యీ కాలానికి యునైటెడ్ స్టేట్సు ప్రభుత్వము వారు బ్రిటిషుదేశానికి విరివిగా ధనసహాయము చేస్తారని తెలుస్తూవుంది.

జపాన్ యుద్ధ నేరస్థుల విచారణ ఏర్పాట్లు

వాషింగ్టన్, సెప్టెంబరు 5: జపాన్ యుద్ధనేరస్థులనుకూడా జర్మనీ యుద్ధనేరస్థులను శిక్షించినట్లే శిక్షించడం జరుగుతుందని అమెరికా రాజ్యాంగకార్యవారు ఒక ప్రకటన చేశారు.

జపాన్‌వారు అమెరికన్ యుద్ధఖైదీలను చూసినవిధం, జెనీవా ఒడంబడికకూ, అంతర్జాతీయ న్యాయసూత్రాలకూ భిన్నంగా వారు చేసిన ఘోరాలూ విచారించేందుకు తగిన అధికారాలతో ఒక సర్వాన్ని ఏర్పాటు చేస్తారట.

ఏ. ఐ. సి. సి. సమావేశము

బాంబే, సెప్టెంబర్ 5: సెప్టెంబరు 21 వ తారీఖున జరుగవున్న అఖిలభారత కాంగ్రెసుసంఘ సమావేశానికిగాను వలయు ఏర్పాట్లన్నీ చాలవరకు పూర్తి అయిపోయినవి. 350 అ. భా. కాం. సం. సభ్యులలోకి 45 మంది ఇంకా జైలులో ఉన్నారు. 250 మంది సభ్యులు సమావేశంలో హాజరవుతామని ఇదివరకే తెలియజేశారు. అమెరికన్ టర్కిష్ కన్సులేట్లు సమావేశానికి రాగోరుతున్నామని విజ్ఞప్తి చేశారు.

వసతి ఏర్పాట్లు

వర్కింగుకమిటీ సభ్యులకు వసతిఏర్పాట్లు పూర్తిఅయినాయి. వారికోసం నాలుగు విశాలమైన బంగళాలను తీసుకున్నారు. ఇవి కోర్ గాన్ పార్కు ప్రాంతంలో ఉన్నాయి. ఈ ప్రాంతం పూనా లోని ధనికవర్గానికి నిలయం. సమావేశం గాంధీజీ ఉంటున్న ప్రకృతి చికిత్సాలయంలో జరుగుతుంది. ఈ బంగళాలున్న ప్రాంతానికీ సమావేశం జరిగేచోటికీ 2 మైళ్లుంటుంది.

గాంధీగారి ఆరోగ్యము

పూనా, సెప్టెంబర్ 5: గణేశ్ శాస్త్రి జోషీ నేడు గాంధీగారిని సందర్శించారు; పూనానుంచి సేవాగ్రామానికి వచ్చిన తరువాత గాంధీగారి ఆరోగ్యము చాలాబాగు పడ్డదని వీరు చెప్పారు. సేవాగ్రామానికి చుట్టుపట్ల కలరా చెలరేగుతున్నదనీ దీనికి ఒక చికిత్స సూచించమనీ గాంధీగారు జోషిజీ వ్రాశారు; జోషీజీ ఒక మంచి ఆయుర్వేద చికిత్సను సూచించారట.

బామాజాడ తెలియలేదు

రంగూన్, సెప్టెంబరు 5: బర్మాజపాను ఆక్రమణలో ఉన్నప్పుడు బామా గవర్నమెంటులో మంత్రిగా పనిచేసిన తాకిన్‌సు మందలయిన వారందరూ బామాతో సహా బ్రిటిషువారు తిరిగి రంగూన్ పట్టణాన్ని ఆక్రమిస్తూ ఉండగా రంగూను నుంచి మోల్మేన్ పారిపోయినారు. ఇప్పుడు తాకిన్‌సు మోల్మేనునుంచి తిరిగి రంగూను చేరినాడు. అక్కడనుంచి కొంతమంది సముద్రమునూద కొంతమంది రహదారి ప్రయాణముచేసి రంగూన్ చేరినారు.

బామా మొదలయినవారు ఇప్పుడు మోల్మేన్‌లో లేరు. వారిజాడ ఇంకా తెలియలేదు.

కి॥ శే॥ కె. కేశవరావుగారు

కర్నూలు, సెప్టెంబరు 5: పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంటు శ్రీ. కె. కేశవరావుగారు ఈ మధ్యాహ్నం వచ్చినపనుపు ఆరోగ్యశాఖకు బదిలీచేశారు ఉత్కరించారు. న్యూనిసెలు హెల్త్ ఆఫీసరు కె. కేశవరావుగారు వారిని రోడారి బంగళాకు తీసుకుపోతుండగా కారులో స్పృహతప్పి పడిపోయారు. ఆస్పత్రికి తీసికెళ్లేటప్పటికి ప్రాణం లేదని నిర్ధారణ అయింది. రక్తపు పోటుతో బాధపడుతున్నారని, సంగతి అని మరణించారని తెలుస్తున్నది. వీరికి నలుగురు పిల్లలు, కుటుంబము ఉన్నారు.

నాగార్జున శిల్పపీఠము

మాచెర్లలో ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రత్యేకవిలేఖరి)

మాచర్ల, సెప్టెంబరు 5: ఆంధ్రదేశ ఇతిహాసంలో నిన్నటి వృత్తాంతము సువర్ణాక్షరాలలో వ్రాయవలసినది. మాచర్ల రైలు స్టేషన్‌కు దగ్గర, చంద్రభాగ తీర్థమునకు, రహదారికి చేరువన నాగార్జున విజ్ఞాన సమితివారి నీయో ఫలితముగ నాగార్జున శిల్పపీఠము నిన్న వెలకొన్నది.

నిన్న ఉదయం ఊరేగింపు కౌగానే కృష్ణాపత్రిక సంపాదకులు కొటారి వేంకటేశ్వరరావుగారు, స్వర్గీయ శ్రీముట్నూరు కృష్ణారావుగారి పేర నిర్మించనున్న చిత్రశాలకు హిందూ సంప్రదాయానుసారము శంకుస్థాపనం చేశారు. విజ్ఞానసమితికి కంబంపాటి రామకోటేశ్వరరావు, రంగా నంచయ్యగార్లు చేసిన దత్తమైన స్థలంలో ఈ లాంఛనం జరిగింది. డాక్టరు పి. శ్రీనివాసచారి, కె. రామకోటేశ్వరరావు, ప్రమోదకుమార చటర్జీ, డి. గోపాలకృష్ణమూర్తి, వి. రామయ్య చౌదరి, యస్. పెట్టుపల్లి, సుద్రం మల్లయ్య, బి. శివరామయ్య, యం. గాలయ్య, ప్రభృతులనేకులు, ఉద్యోగి ప్రముఖులు, వర్తక శ్రేష్ఠులు, మహాజనులు పలువురు ఈ ఉత్సవానికి వచ్చారు. శ్రీ కొటారి వేంకటేశ్వరరావుగారు యీ సందర్భమున ఆశువుగా యిలా పద్యం చదివారు.

"భువని నిర్మాణకర్మకు మూలమైన
సచ్చిదానందరసము, మాచర్ల చెన్న
కేశవుడు కడకంట వీక్షించి, శిల్ప
మూల సౌందర్యశంకువు సాకుగాక॥
శిల్ప సౌందర్యమును విప్పిచెప్ప ప్రోడ
సకలకళల రహస్యముల్ చాటు జాణ
కృష్ణరాయని పేరవెల్గించు చిత్ర
దీప మిద్ద మాంగళ్యమ్ము జేపుగాత"

సాయంత్రం మాచర్ల గ్రామంలో మంటపంవద్ద బెజవాడ యస్. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ డాక్టరు పుట్టపర్తి శ్రీనివాసాచారిగారి అధ్యక్షతన పెద్దసభ జరిగినది. తమకి అవకాశం కలిగించిన కోలవెన్ను రామకోటేశ్వరరావు, సుద్రం మల్లయ్యగార్లకు శ్రీనివాసాచారిగారు ధన్యవాదములు చెప్పుతూ చిత్రలేఖనము శిల్పము బోధించుటకై యీ నాగార్జునశిల్పపీఠమును స్థాపించినందుకు మాచెర్ల పౌరులను సుద్రం మల్లయ్యగారిని కో. రామకోటేశ్వరరావుగారిని అభినందించారు.

శిల్ప పీఠమునకు ప్రధానాచార్యులుగా వచ్చిన ప్రమోదకుమార చటర్జీగారు మాచెర్లలోనే జీవితపర్యంతం ఉండిపోవ నిశ్చయించుకొనుట ఆంధ్రుల అదృష్టమనియు, వీరివల్ల సకలమైన మేలునుపొందుట కవ్యవనియు శ్రీనివాసాచారిగారు హెచ్చరికచేస్తూ చటర్జీగారి శిల్ప చాతురిని ప్రశంసించారు.

ఆంధ్రుల కళాసౌజన్యం చాటుటకు నాగార్జునకొండయే తగినదని తెలుపుతూ ఆంధ్రుల పూర్వ శిల్ప ప్రాభవమును జ్ఞాపకముచేసి ఆంధ్రులు ఇప్పటి దీనస్థితినుంచి లేచినవారై తిరిగి ప్రతిభ చూపవలెనని శ్రీనివాసాచారిగారు చెప్పారు.

ఆంధ్రజిల్లాలన్నియు ధారాళముగా విరాళము లిచ్చి ఈ పీఠమునకు సాయంచేయవలెనన్నారు.

తర్వాత శిల్పాచార్య శ్రీ ప్రమోదకుమార చటర్జీగారు చేసిన ఉపన్యాసం కొటారి వెంకటేశ్వరరావుగారు తెలుగు చేసి చెప్పినారు.

శ్రీ చటర్జీగారు తాము 23 ఏండ్లక్రితం ఆంధ్రజాతీయకళాశాలకు చిత్రకళాశాల నిర్మించే నిమిత్తం వచ్చినప్పటి జ్ఞాపకములు, అప్పటి కళాధిరులు ఉత్సాహములు తెలియజేస్తూ తాము పైన కొంతకాలం బరోడాలో గడిపి అంటే స్వతంత్రమైన కలకత్తాకేరి స్వతంత్రంగా చిత్రరచన చేసుకుంటూఉండిగా నిత్రుడు రామకోటేశ్వరరావుగారి కలమ నిక్కలచేసే నిమిత్తం ఇపుడు మళ్ళీ 23 ఏండ్లకు మాచర్లకు ఆంధ్రభూమికి వచ్చినన్నారు. మీ అందరితోపాటు నేనిటి ఈ రుసక్కాలంలో ఇక్కడ ఇటువంటి ఉద్యమం కొనసాగవన్నారు. వారు ఉపన్యాసక్రమంలో ఇలా చెప్పారు.

పూర్వకాలంనుంచీ దక్షిణాదిమందు అనుక్రమంగా వస్తున్న శిల్పకళ అంతరించిపోతోంది. దానిప్రభావ మటువంటిది. ఆ శిల్పకళాస్రవంతి మనలను మోక్షప్రాప్తికి కొంపోయితీరుతుంది. కళాద్వారమున రసస్థితిపొందే మన భారతీయ నాగరకతా సంస్కారము బహు పురాతనమైనది. అఖండ సచ్చిదానందమైన పరతత్త్వమును పొందుటయే భారతీయులకు లక్ష్యము. ఆర్యులు అట్టి పరతత్త్వ సిద్ధింపజేయుటయే మన కళాసంప్రదాయం. మన కళలకు గలశక్తి మనకు అనుభూతమైనట్లే. పురాతనమైన యీ మనకళా సంప్రదాయాన్ని, మన యీ కొలదిని మానుకొని మన సంస్కారానా గ్వంచనంటే.

ముఖ్యంగా మన పురాతత్త్వ పరిశోధకులు చేస్తున్న కృషివల్ల ఈ శతాబ్దాలనుండి మన కళాసంస్కారాన్ని కళ్ళకు కట్టినట్లు బయటపడినవి. నేనేమి మనకు ప్రగల్భాలు చూపే నూతన పుష్టిని, ఉత్సాహాన్ని ఇస్తున్నవి. అట్టినిధులలో నాగార్జునకొండ ఒకటి. పూర్వం విజ్ఞానపీఠంగా, కళాసర్వస్వంగా వెలసిన ఆ కొండయే నేడిచట ఈ కళాపీఠం వెలకొల్పడానికి కారణమయింది. కనుక ఆంధ్రాంధ్రాంధ్రదినదినాభివృద్ధిచెందే కళాపీఠము ని చుట్ట సృష్టింపగోరుచున్నాము. మన భారత భూమిలో ఉన్న ఇతర కళాపీఠములతో పాటు ఇది కూడా మన సంస్కారానికి కల్పవృక్షం కాగలదనే ఆశయముతోనే నేనీ సమయమున సేవింపవచ్చితిని. మిత్రులందను ఎరిగినదే.

ఇంతకంటె విస్తరించి మిమ్ము నాయాసపెట్టను. మన సంకల్పమేమో మీ కందరికి తేటతెల్లమే. దాని పరిపూర్తియే మీరందా మనసారా కోరుచున్నాము. పరమాత్మ సాక్షాత్కారం కొరకు మనమంతా సంకల్పం ఫలించేటందుకు ఈ పూనిక విడువక, శక్తివంచనచేయక త్రికరణశుద్ధులతో ఈ కృషి సేయుదుముగాక! ఈశ్వరుడు మనల ననుగ్రహించి, మనకు మార్గదర్శియు, శక్తి ప్రదాతయునగుగాక!

అనంతరం శ్రీ కొటారి వేంకటేశ్వరరావుగారు భారత శిల్పాచార్యునగుటంనుంచి దీక్షోపన్యాసం చేశారు.

ఆపైన కోలవెన్ను రామకోటేశ్వరరావుగారును, సుద్రం మల్లయ్యగారును విజ్ఞానసమితి ఈ శిల్పపీఠముల స్థాపనను గురించి తెలియజేశారు. చట్టర్జీగారి సేవలను గుర్తుకొని ఆంగ్రులందరును యీ పీఠమునకు సర్వసహాయం చేయగోరారు. కుట్నూరు కృష్ణరావుగారు భారతీయ నైతికజీవనం దుకు చింతిస్తూ ఈ పీఠానికి నిరంతరమూ వారి ఆశీర్వచనముండునన్నారు. పాలేటు వేసిన పెంతిములను నడిపి, స్థలము చూపి మిచ్చినవారిని అభినందించారు. ఈ పీఠమునకు, చిత్రశాలకును 50 ఎకరాల స్థలమును దానముగా లభించినది.

విజ్ఞాన సమితి ఉపాధ్యక్షుడు వి. రామయ్య చౌదరిగారి వందనాన్వయంతో రాత్రి 11 గంటలకు సభ ముగిసినది.

'లీగుతో రాయబారాల ఉ



గర్భశయరోగనివారిణి

ప్రతి వనితకు, గర్భకోశసంబంధమైన వ్యాధులనుండి విముక్తినొసగి, ఆనందం చేకూర్చుతుంది.

కేవలకుటీరపరిశ్రమగా తయారయినది

వైద్యవిద్యార్థులకి, ఆంధ్రదేశాలలోని ఏజెంట్లు:

సీతారామ జనరల్ స్టోర్స్,

సికింద్రాబాదు - బెజవాడ - మధురై.

ఉచితము!

1945-46 క్యాలండర్

మరియు 1945 ఇండియన్ పెన్ మాడల్, స్టాండర్డు న్యూగోల్డు ఆకరణముల చిత్రములైన క్యాటలాగునహా ఉచితము. 4 పాస్టేజీబిళ్లు, బొంబాయి ప్యాసెజ్ రెండు రంగరమలు, ఒక జత చెవుల పోగులు. ఒక లాకెట్టు, యీ కన్వెషన్ రద్దుచేయక ముందే వ్రాసికొనువారికి పంపబడును.

KHARKHANA NAYA SONA,
Anarkali (A. M.) LAHORE.
4 (2-57)

సుప్రసిద్ధ పిఠాపుర వైద్యము

అద్భుత వీర్య వృద్ధికి

శ్రీ కృష్ణానంద చాతుర్భుజ రేచ్యము

బంగారము చేరియున్నది 20 గ॥ డబ్బీ 8-8-0

సర్వవిధ సంతానాలకు దివ్యౌషధము

నెల 1-కి 3 మండల పరీక్ష రు 10-8-0

గనేరియా నిర్మూలం 4 టన్నులు రు 5-0-0

పోస్టు ఖర్చులు ప్రత్యేకము,

డా॥ రాపర్తి గంగారాయుడు అండ్ సన్సు

ద్రాక్షారామ – తెనాలి. గుంటూరు.

కుష్ఠు బొల్లి

వగైరా మేహమచ్చలు. నెగ. నవాయి వ్యాధులకు, గ్యారంటీ ఎకిత్సా: క్యాటలాగు ఉచితము. ఆ. వి. రెడ్డి, ప్రొప్రయిటరు. వి. రెడ్డిఅండ్ కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

ఈశ్వరుడు "గనోక్వెట్"

అన్నిసైగలనుఅద్భుతముగతగ్గించును

(అన్నిమందులషాపులలో)

ఈశ్వరనార్కోటిక్ లాబొరేటరీస్

రంజాన్ ఇడ్పండుగకు గొప్ప చిత్రము



7-9-45 శుక్రవారంనుండి

దక్షిణములో ముఖ్యకేంద్రములందు

ఒకేసారి విడుదల.

రోజూ 3 ఆటలు:

మద్రాసు సాగర్ & సెలెక్టు

బెంగుళూరు సాగర్ & మెజెస్టిక్

మైసూరు రంజిత్

రంజాన్ ఇడ్రోజున

హైద్రాబాదు జమూరుద్ మహల్ & సెలెక్టు

అశోక్‌కుమార్

వీణ, నర్గీస్

చంద్రమోహన్

పానవాజ్

నటింప

మెహబూబ్ నాడి చారిత్రక చిత్రం

హుమాయున్

మద్రాసు సెలెక్టులో ఒకవారం మాత్రమే హుమాయున్ చూడబడును.

14-9-45 శుక్రవారంనుండి—"అంధేరా"

నోటీసు

బెజవాడ జి॥ ముం॥ కోర్టులో

O. S. 476/45.

వాదులు:—సుంకు లక్ష్మీనరసింహం వగైరాలు.

ప్రతివాదులు:—పోదాగారు మహమ్మదు ఖాసిం సాహెబు వగైరా.

ఈ నెంబరు వాదులు వుయ్యూరు గ్రామంలోని సింగవుల ప్రతినిధులుగా యీ నెంబరు ప్రతివాదులను పైవుయ్యూరు గ్రామంలోని మహమ్మదీయులకు ప్రతినిధులుగా దావా దాఖలుచేయుటకు పర్మిషన్‌నిమిత్తం నోటీసులు దాఖలుచేసి పర్మిషన్ పొందినారు. సదరు దావా 24-9-1945 తేదికి వాయిదా అయియున్నది. గనుక పార్టీలుగా చేర్చవలసినవారు చేర వచ్చును.

బెజవాడ, 3-9-1945. } ముసునూరి వెంకటరామయ్య.

ప్రకటన

నెల్లూరుజిల్లాబోర్డు, నెల్లూరు

ఇందువల్ల యావన్మందికి తెలియ జేయనేమనగా, కోవూరు నాస్తవ్యులు శ్రీ కాశీపులైన సన్నపురెడ్డి వేణుగోపాలరెడ్డిగారు తే 23-11-1939 న గ్రామాన వీలునామావల్ల నెల్లూరుజిల్లాబోర్డుకు సంక్రమించి నెల్లూరు జిల్లాబోర్డువారి స్వాధీనంలోవుండు భూములను విక్రయించుటకు నెల్లూరుజిల్లా కోర్టువారు 1945 సంవత్సరపు ఓ. ఎస్. నం 9 రుజూయు త్తర్వు యిచ్చినందున 1945 సం॥ సెప్టెంబరు నెల తే 17 వ తేదీ మొదలుకొని గ్రామములోని భూములను సదరు గ్రామముల చావడిలవద్ద బహిరంగముగా యాలంద్వారా విక్రయించబడును. సదరు యాలములలో పాటలుపెట్ట నుద్దేశించువారు సదరు భూములయొక్క వివరములను యాలం మరతేదీలను నెల్లూరు జిల్లాబోర్డు ఆఫీసునుండి స్వయముగాగాని లేక వ్రాతమూలముగా గాని తెలుసుకొనవచ్చును.

District Board office. Nellore. Dated 29—8—1945. | (Sd.) P. Govindu Reddy, President.

నోటిఫికేషన్

మదరాసు యూనివర్సిటీ

తెలుగులో శాస్త్రగ్రంథప్రచురణ

ప్రోత్సాహమునకుగాను, రామారాయనింగారి ప్రయుజు యెండోమెంటు క్రింద తెనుగులో మానవశరీరశాస్త్రము గురించి దేహధర్మవిషయ ప్రత్యేక వివరణముతో వ్రాయబడిన ఉత్తమగ్రంథమునకు విశ్వవిద్యాలయమువారిచే సంవత్సరము రు 500/- ల బహుమతి యివ్వబడును. కావలసిన వివరములతో వ్యాసము రిజిస్ట్రారుగారికి 1946-వ సం॥ ఆగస్టు 1-వ తేదీలోగా అందునట్లు పంపవలెను. మిగతా వివరములకు వ్రాసికొనుగొనవచ్చును.

(అనుపతిని)

యూనివర్సిటీ బిల్డింగ్సు ప్రెస్, మదరాసు. 28 ఆగస్టు 1945. } W. McLEAN, Registrar.

శ్రీ గౌతమీ విద్యాపీఠ వార్షికోత్సవాలు

రాజమండ్రి, సెప్టెంబరు 1: శ్రీ గౌతమీ విద్యాపీఠ వార్షికోత్సవాలు ఆగస్టు 25 నుండి 30 వరకూ సింగరాజు సుబ్బరాజు హాలులో జరిగినవి. ఈ సందర్భంలో ప్రతిరోజూ సాహిత్యసభలు జరిగినవి. ఈ సభలకు రాయవరం వంకటపల్లి, కవి సార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి, పిఠాపురం చదంబరశాస్త్రి, పుల్లేల ఉమామహేశ్వర పండితులు, వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి, నేదాలం కేసావధానిశాస్త్రి, మరుపాడు శేంభన్నశాస్త్రిగార్లు క్రమంగా అధ్యక్షత వహించారు.

సంస్కృత ప్రాశస్త్యం పోటీపరీక్షల విధానమునుగూర్చి పిఠాపురి చిదంబరశాస్త్రి, పుల్లేల ఉమామహేశ్వర పండితులు, యారమూరి మల్లికార్జునరావు, ముదుంబై వెంకటనరసింహాచారి, కస్తూరి సుబ్బారావు, వేదుల రామశాస్త్రి, భమిడిపాటి తమ్మయ్య, మద్దూరి శివరామకృష్ణయ్యగార్లు మాట్లాడారు. శ్రౌతస్మార్తకర్మలను గూర్చి శ్రీ పాద లక్ష్మీనరసింహ సోమయాజులుగారు, పూర్వదాక్షర మీమాంసలను గూర్చి కంజాడై రామానుజాచార్యులుగారు, కరువాడ శేంభన్నశాస్త్రిగారు ప్రస్థానత్రయాన్నిగూర్చి కడియాల సీతారామశాస్త్రిగారు ద్వైతాద్వైతాలను గూర్చి మాట్లాడారు. జోన్నలగడ్డ సత్యనారాయణగారు ఆర్యుల సుస్తానుగూర్చి ఉపన్యసించారు. పిడపర్తి సుబ్రహ్మణ్యశాస్త్రి, పిసపర్తి కృష్ణమూర్తిశాస్త్రి, పిడపర్తి వెంకటరమణ సిద్ధాంతి, భమిడిపాటి తమ్మయ్య సిద్ధాంతిగార్లు జ్యోతిషశాస్త్రాన్నిగూర్చి మాట్లాడారు. మతిత్రయ సామరస్యాన్నిగూర్చి ఎన్. త్రినివాసాచారిగారూ, కొట్లూరి సోమశేఖరశాస్త్రిగారు చర్మనాలనుగూర్చి మాట్లాడారు. మహేంద్రవాడ సుబ్బారాయశాస్త్రిగారు వ్యాకరణ శాస్త్రములను, చల్లా సుబ్బారాయశాస్త్రిగారు మంత్రశాస్త్రం, కర్రా అగ్నిహోత్రశాస్త్రిగారు వేదవేదాంగాలను, కందాళం నరసింహాచార్యులుగారు రామాయణం విశిష్టాద్వైతములను, కుంచేటి పద్మనాభశాస్త్రిగారు ఋగ్వేదం, దాని అభివృద్ధి- చిరాపూరి ఆనంతపద్మనాభశాస్త్రిగారు పురాణాలనూర్చి మాట్లాడారు.

కవితా ప్రదర్శనం

పిఠాపురి చిదంబరశాస్త్రిగారు తాము ఆంధ్రీకరించిన పద్మపురాణంనుంచి కొన్ని ఘట్టాలు చదివారు, గోరు సంఘ అచ్యుతసూర్యనారాయణ, సింగరాల సూర్యనారాయణశాస్త్రి, పిలకా గణపతిశాస్త్రి, చీరం వెంకటాచలపతి, ముక్కచిల్లి అన్నప్పశాస్త్రి, ముదుంబై హరిహర నరసింహాచారి, వేదులనారి, వాసా సూర్యనారాయణశాస్త్రి, శ్రీపాద సోమేశ్వరశాస్త్రి, లక్కా వజ్జల వెంకటకృష్ణశాస్త్రి, పారుపూడి చలమయ్యశాస్త్రి ఉమామహేశ్వర పండితులుగార్లు పాల్గొన్నారు.

పై విద్యాపీఠంవారు సంస్కృతాంధ్ర కవిత్వాలలో పోటీపరీక్షలను ఏర్పాటుచేశారు. తెలుగుకవిత్వంలో పిలకా గణపతిశాస్త్రి, వేదులరామశాస్త్రిగార్లకూ, సంస్కృత కవిత్వంలో లక్కావజ్జల వెంకటకృష్ణశాస్త్రి, వాసా సూర్యనారాయణశాస్త్రిగార్లకూ బహుమతులు ఇచ్చారు. ప్రతిసంవత్సరమూ ఈవిధంగానే కవులను సన్మానించటానికిపీఠంవారు తీర్మానించారు.

— ఆంధ్ర విశ్వవిద్యాలయంలో — ఆంధ్రత్వం లేదు

పలువురు ప్రముఖులు ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రణాళికను గూర్చి చర్చించారు. రాయవరం వంకటపల్లి, పిఠాపురి చిదంబరశాస్త్రి, ఉమామహేశ్వర పండితులు, మద్దూరి శివరామకృష్ణయ్యగారలు మున్నగువారు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో తెలుగు పాఠ్య గ్రంథ ప్రణాళిక సరిగా లేదు, సంస్కృతానికి సరిఅయిన ప్రోత్సాహం లేదు, శాస్త్రాలను తెలుగులోకి తర్జుమా చేయటానికి ప్రయత్నాలు లేవు, ఆంధ్రభాషకు తగిన ప్రాముఖ్యం ఇవ్వటం లేదు అనీ, ఆంధ్ర ప్రజలు విశ్వవిద్యాలయాన్ని సక్రమ పద్ధతులలో నడిపించటానికి తమ శక్తిని కేంద్రీకరించాలనీ సూచించారు.

వేదశాస్త్ర పరిషత్తు

గౌతమీ విద్యాపీఠంవారూ, వేదశాస్త్ర పరిషత్తు వారూ కలసి ఈ సాలు పండిత సన్మానం ఏర్పాటుచేశారు. పయ్యూరు నుండి పండితులు వచ్చారు. మరువాడ శేంభన్నశాస్త్రిగారు సభకు అధ్యక్షత వహించారు, కడియాల పేరంధామయ్యగారు కృతార్థులయినవారిచే వేదపఠనం చేయించారు, పీరఘంటల లక్ష్మీనరసింహమూర్తి, జలూపల్లి ఫుల పురుషోత్తం మున్నగువారు మాట్లాడారు, శ్రీ విశ్వనాథ జగన్నాథ ఘనాపాఠీగారు ఉత్తీర్ణులయినారు, బహూకరింపబడినారు.

కందుల వీరరాఘవస్వామిగారి ఆరోగ్యము

రాజమండ్రి, సెప్టెంబరు 4: శ్రీ కం. వీరరాఘవస్వామిగారు చందుసలలరుంచి క్షేమంగా ఉంటున్నారు. వీరిస్థితి చందు రోజులనుంచి అధ్వాన్నంగా నున్నది.

పారిశ్రామిక సభ

బెజవాడలో

కలకత్తా, సెప్టెంబరు 4: ఆంధ్రా మాన్యుఫాక్చరర్ల సంఘ వార్షికసమావేశ ప్రథమ పారిశ్రామికులసభ బెజవాడలో సెప్టెంబరు 15, 16-వ తేదీలలో జరుగుతుంది. డి. ఎల్. మహాలింగారావు అధ్యక్షులు; అంతర్జాతీయ సహకార సంఘ జనరల్ సభ్యుడు డా॥ బెనహాన్ సింగ్ ప్రారంభోత్సవం జరుపుతాడు. గృహ పరిశ్రమల శాఖకు ప్రిన్సిపాల్ అగర్వాల్ గారు ప్రారంభిస్తారు. శ్రీ జి. సీతారామశాస్త్రిగారు గృహ పరిశ్రమల శాఖా సమాచారానికి అధ్యక్షులు.

రాష్ట్ర స్వాస్థ్యము

ఆగస్టు 25 వ తేదీతో వారంలో కలుపు వ్యాధిగలవలన 203 మంది కాలం చేశారు. కర్నూలు, కృష్ణా, నెల్లూరు, కడప జిల్లాలలో కలరాయున్నూ, కోయంబత్తూరు, సేలం, జిల్లాలలో ప్లేగున్నూ ప్రబలినవి. మశూచిరోగ్యమంతటా తగ్గుగా నున్నది.

వ్యాధులు	సోకినవి	చావులు
కలరా	277	149
మశూచి	201	49
ప్లేగు	33	5

మదనపల్లిలో మళ్లీ ప్లేగు

మదనపల్లి సెప్టెంబరు 1: ప్లేగు మళ్లీ బోయపేటలో పొడసూపినది. 5 నుండి సోకి ఇద్దరు మరణించారు, ప్రభుత్వం ఆస్పత్రిలోనూ, ఛోషా ఆస్పత్రిలోనూ ప్లేగు పరిశీలనవారిని ఇప్పుడు చేర్చుకొంటూ ప్రత్యేకించిన వార్డులలో చికిత్సచేస్తున్నారు. ప్రజలు మళ్లీ ప్లేగువచ్చిందని భయపడుతున్నారు.

ప్లేగు భయము

హిందూపురం, సెప్టెంబరు 4 ఈ ఊరికి చేరువనే ఉన్న మైసూరు సంస్థాన పట్నము గోరిబిదనూరులో ప్లేగు వ్యాపించినది; ప్లేగుబాధ ఇటీవలనే తొలగిన ఈ పట్నానికి అక్కడనుంచి జనంవచ్చి పోతున్నారు. గతసంవత్సరం 8 నెలలపాటు ఊరిజలుపల నివసించిన ప్రజలుతిరిగి భయగ్రస్తులౌతున్నారు.

సన్మానము

హిందూపురం, సెప్టెంబరు 3: సత్యప్రకాశక రామచంద్రరావుగారిని సన్మానించే నిమిత్తము నిన్నసాయంత్రం టౌన్ బ్యాంకులో కట్లూరు సుబ్బరావుగారి అధ్యక్షతన సభ జరిగినది. ప్రజలతరపున సభాధ్యక్షుడు రామచంద్రరావుగారికి రు 116 లును, ఖద్దరు శాలువలను బహూకరించారు.

హైదరాబాదు, సెప్టెంబరు 3:— శ్రీ దత్తాత్రేయ శర్మగారి అధ్యక్షతన నిన్న సాయంత్రము నిజాం రాష్ట్రాంధ్ర మహాసభ పిందరాబాదు తాలూకా కమిటీవారు సభచేసి శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారిని సన్మానించారు. వారిని ఆచార్యస్వామిగారు సభవారికి పరిచయం చేశారు. హరిసర్వోత్తమరావుగారు సత్కారానికి తగురీతిని బదులు చెప్పకూ ఆంధ్రులకు లక్ష్యవారమనే భావము ఉండకూడదనియు, అన్నివిషయములను అర్థసరులుగ నడచుచున్నామనియు తెలిపి సన్మానమునకు కృతజ్ఞత వెలిబుచ్చారు.

వార్షికోత్సవము

హైదరాబాదు: సెప్టెంబరు 1: శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయ 44 వ వార్షికోత్సవము ఆగస్టు 29, 30, 31 తేదీలలో చక్కగా జరిగినది. మొదటిరోజు సభకు అధ్యక్షుడుగా డి. చర్ల హరిసర్వోత్తమరావు గారు గ్రంథాలయోద్యమమును గురించి ముచ్చటించారు. రెండవనాటి సభాధ్యక్షులు తనికెళ్ల వీరభద్రుడుగారు సంస్కృతభాషనుగురించి ప్రసంగించారు. మూడవరోజున రాజా బహదూరు వెంకట రామారెడ్డిగారి అధ్యక్షతన జరిగినసభలో హరిసర్వోత్తమరావుగారు వయోజన విద్యనుగురించి మాట్లాడారు.

రాజాబహదూర్ వెంకట రామారెడ్డిగారు అధ్యక్షుడుగను, అక్కినేపల్లి జానకి రామారావుగారు, నల్లూరి సూర్యనారాయణ రావుగార్లు ఉపాధ్యక్షులుగను, బి. విశ్వనాథంగారు కార్యదర్శిగను ఎన్నికలు జరిగినవి.

ఇద్దరుబందీల విడుదల

గుడివాడ, సెప్టెంబరు 4: శ్రీయుత ఆర్. కులకర్ణి, మారపనేని రామగిరి రావుగార్లను జిల్లా సెషన్సుజడ్జి నిన్న విడుదలచేశాడు. గత జూనులో గుడివాడ సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు వీరిద్దరిని జేశరక్షణ శాసనం ప్రకారం ఏడాదిశిక్ష విధించినారు. కులకర్ణిగారు పూనా లోక శక్తిపత్రికా సంపాదక వర్గమునకు చెందినవారు.

కీ. శే. భట్రాజు వెంకట్రాయులుగారు

ఎలమంచిలి, సెప్టెంబరు 3: క్రిమినల్ లాయరుగా పేరుగాంచిన న్యాయవాది పంకగ్రామములుగారు వ్యాధికిలోనై నిన్న మృగ్యాన్నం 12 గంటలకు 70 వ యేట మరణించారు.

భారత కమ్యూనిస్టుల భవిష్యత్తు

బి. శివరావుగారిఅభిప్రాయం

మాంచెస్టర్, సెప్టెంబరు 4: భారత దేశములో భవిష్యత్రాజకీయ రంగములో కమ్యూనిస్టుల స్థితినిగురించి "మాంచెస్టర్ గార్డియన్" పత్రికలో శివరావు ఒక వ్యాసము ప్రకటించినాడు."

అ వ్యాసములోని ముఖ్యాంశములు.

కిందటి ఇరవై సంవత్సరాలలోనూ భారతదేశములో కమ్యూనిస్టుల కార్యక్రమాన్ని గురించి చెప్పిన తరువాత ఈ విధముగా వ్రాసినాడు.

"అన్ని రాజకీయ సంస్థలలోనూ అనగా కాంగ్రెసులోనూ ముస్లింలీగులోనూ ఫుమెన్స్ కౌన్‌ఫరెన్సులోనూ - క్రేడ్ యూనియన్లలోనూ రైతు సంఘాలలోనూ చిన్నచిన్న జట్లు కమ్యూనిస్టులు బయలుదేరినారు.

ఇక మందువారు ఏ పద్ధతిని అనుసరిస్తారో నిర్ణయించడము చాలా కష్టము. యుద్ధసమయములో తమ సంస్థలను బలపరచుకోడానికి అతి నిపుణముగా అవకాశాలను ఉపయోగించుకొన్నారు. పూర్వముకన్నా యిప్పుడు వారికి పలుకుబడి యెక్కువ. బలవంతులున్నూ అయినారు.

అనేక విషయాలమీద, ఇదమిత్థముగా ఇప్పుడు నిర్ణయించడానికి వీలుకానిఅనేక విషయాలమీద, వారి భవిష్య ద్విధానము ఆధారపడుతుంది. ఎంతవరకు కమ్యూనిస్టులున్నూ సోషలిస్టులున్నూ తమ అభిప్రాయ భేదాలను పోగొట్టుకొని ఘర్షణలను ఎదిరించగలరో చూడవలసిఉంది. ఇది భారతదేశానికి సంబంధించినంతవరకూను అని చెప్పవచ్చును. ఇక విదేశాంగముగా నయితే శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశములో సోవియెట్లకు ఆటియాన్సిండ వాసుల విషయములో యిదమిత్థమయిన వైఖరిలేదని మలటాన్ తెలియజెప్పినాడు.

'నేను పిరికిగుండె వాణ్ణికాను'

అబ్దుల్ కయూమ్ ఘోష

పెషావర్, సెప్టెంబర్ 4: 'నేను ముస్లింలీగులో చేరిన విషయమై డా॥ ఖాన్ సాహెబ్‌చేసిన ప్రకటనను చూశాను. ఈ విషయమై అసలు నే నెవరితోనూ వివాదపడ తలచుకోలేదు. డా॥ఖాన్ సాహెబ్ కవ్వించాడు కనుక తప్పడంలేదు.' అని అబ్దుల్ కయూం ఇవ్వాళ ఒక ప్రకటన చేశాడు.

ప్రకటనలో ఇంకా ఇట్లా ఉంది: 'నేను పిరికిగుండె వాడినవడంవల్లనే కాంగ్రెసులోనుంచి వెళ్లిపోయానన్, అది కాంగ్రెసుకే మంచిదనీ ఖాన్ సాహెబ్ ఏదో చెడదతీరినట్లు మాట్లాడాడు. 1934 లో కాంగ్రెస్‌లో చేరినది లగాయతు నేను సమయంవచ్చినప్పుడల్లా ఖాన్ సాహెబుతోపాటు త్యాగంచేస్తూనే వచ్చాను.

'1942 లో ఆగస్టు ఉద్యమం ప్రారంభింపబడిన వెంటనే నేనూ అందులో చేరి 42 సెప్టెంబరుంచి 43 మే వరకూ ఖాన్ సాహెబ్‌తోపాటు పల్లెపల్లెకూ వెళ్లి సత్యాగ్రహులను చేర్చుకోవడంలో పనిచేశాం. వారే న్యాయస్థానాలపై దొమ్మీలుచేశారు. సర్ జార్జి కన్నింగ్‌హాం ప్రభుత్వం వేరు దారి తొక్కింది. మేమంతా పనిచేస్తున్నామ్ మర్దాన్ జిల్లా వెలుపల ఎవ్వర్నీ అరెస్టుచేయలేదు.

'గఫర్ ఖాన్ ఆజ్ఞప్రకారం 42 ఆగస్టు నుంచి 45 మే వరకూ నేను ప్లీడరీవృత్తి మానుకున్నాను. నా ఏకవోపాధి అదే. ఆకాలంలో ఖాన్ సాహెబ్ తన డాక్టరు వృత్తి జరుపుకోనే జరుపుకున్నాడు. కనుక నేను పిరికిగుండెవాడినని ఖాన్ సాహెబ్ అనడం సర్వ అబద్ధం.'

భీమవరానికి మ్యునిసిపాలిటీ

భీమవరం, సెప్టెంబరు 2: లోకల్ బోర్డ్సు డిప్యూటీ ఇన్‌స్పెక్టరు సెప్టెంబరు డి. జానపేలుగారు యీ పంచాయతీబోర్డు తనిఖీచేశారు. పంచాయతీ ప్రస్తుతం చేస్తున్న పన్నులు నిత్యావసరాలకు మాత్రం సరిపోతున్నవన్నారు. భీమవరం గ్రామాభివృద్ధి జనాభాకూ గమనిస్తే త్వరలో మ్యునిసిపాలిటీచేసి, ఏతాత్రిసిటీ, మంచినీటి వసతి, మంచి రోడ్లు మున్నగు సౌకర్యాలు సమకూర్చుటకు వీలవుతున్నారు. మ్యునిసిపాలిటీగా చేయడానికి వీరు సుముఖంగా నున్నారు.

పంచాయతీబోర్డుకై కృషి

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 1:— గూంగర్లపల్లి, కడకట్ల గ్రామాలు తాడేపల్లిగూడెం పంచాయతీబోర్డులో కలిపినప్పటినుంచీ ఆ గ్రామస్థుల సౌకర్యార్థం ఏమీ జరగనందువల్ల ఆ ఆ గ్రామస్థులు పెండపల్లి అగ్రహారమ్యూనిసిపాలిటీ అధ్యక్షులను సమావేశపరచి, తమ అసంతృప్తిని తెలుపుటకు తీర్మానించారు. తమ కొక పంచాయతీబోర్డుకై కృషిచేయ మనానికి అధ్యక్షునికి అధికారం ఇస్తూ తీర్మానించారు.

మదనపల్లి

ఆర్. వి. వెంకటరెడ్డిగారి అధ్యక్షతన జరిగిన సభకు 2000 మంది పైచిలుకు వచ్చారు. యు. కృష్ణమూర్తి, వి. యల్. నరసింహులుగార్లు ఉపన్యసించారు.

అన్నదాన ధర్మము

శ్రీ ఎన్. వి. ముత్తుకృష్ణారెడ్డి, వారి భార్య శ్రీమతి కృష్ణమ్మాళ్ గార్లు, దక్షిణ ఆర్కాటుజిల్లా, తిండివనంతాలూకా, రత్తనైగ్రామములో, కృష్ణమ్మాళ్ తల్లిగారైన ఆదిపిరెడ్డి మూర్గాగారి 17-వ వ్యర్థవార్షికోత్సవము 1945 ఆగస్టు 23-వ తేదీన జరిపియున్నారు. ఈ సందర్భమున 3,000 మంది బీదలకు ఆంధ్రాబాలురలో సహా అన్నిమతములవారు, కులములకు చెందినవారికి 1945 ఆగస్టు 24, 25 తేదీలలో అన్నదానము గావింపబడెను. ఇపుడు అన్నదానము చేయబడినవారితో మొత్తము సంఖ్య 87,500 అయినది. శ్రీ పురుషులలో స్త్రీలకి, కుంటివారికి వస్త్రదానముగూడ చేయబడినది.

3-9-45 } వి. ముత్తుకృష్ణారెడ్డి, కృష్ణమ్మాళ్.

EDUCATIONAL

దక్షిణశాస్త్రయులో ఒక దీమాక్ ట్రేనింగ్ ఉపాధ్యాయుడు రు. 40-5/ 2-65 స్కేలుమీద శ్రీ పురుషులలో ఆధ్యక్షులవంతి దరఖాస్తులు 1945 సెప్టెంబరు 15 తేదీలకు తీసికొనబడును. మిగతా వివరములు 28-8-1945 నేటి సర్టు సెంట్రల్ జర్నల్ పేజీ 1-వ లో చూచుకొనవచ్చును.

టి. భాస్కరమోనన్,

ప్రిన్సిపాల్, ఆంధ్ర మెడికల్ కాలేజి, విశాఖపట్టణము 1-9-45.

ఆర్టు పిక్చర్ ఆల్బమ్సులు

మంచి ఆకర్షణీయమైన పోజులో మందకీ మనులను తీసిన దక్షిణ సంక్రాంతి పోటోలు ఒకొక్కటిట్టలో 12 పోటోలు కలవు. పోస్టేజి 8 అణాలు అవుతుంది.

1. ప్రపంచ సుందరీమణులు రు. 3/-
2. భారత సుందరీమణులు రు. 3/-
2 ఆల్బమ్సు పూర్తిసెట్టు ఖరీదు 5-8 మాత్రమే. పోస్టేజి వుచితము. 6(2-102)

GERG BOOK DEPOT,
Anarkali (A. P.) Lahore.

దగ్గు, పడిసెములను నిర్లక్ష్యము చేయవద్దు

సుళువుగానే దగ్గు, జలుబు, ఇన్‌ఫ్లుయంజా కలుగుచున్నవి. వాటికి తగిన శ్రద్ధ తీసికొననియెడల కొమ్ముపడిసెము, న్యూమోనియా కలుగవచ్చును. గనుక విమనివారకమగు పెప్సుబిళ్లలను సేవించి శ్వాసకోశవాశములు ఆరోగ్యస్థితిలో నుండునట్లు ఉంచుకొనుము.

పెప్సులోని విలువైన సారము నద్రవముగా నుండును. పెప్సుబిళ్లలు గ్లాసుసీసాలో ప్యాకింగుచేసి మైనముతో సీలుచేయబడినవి. ప్రతి ప్యాకేజీలో ఒక బిరడా స్క్రూయున్నవి. దాదేవిరము ముఖ్యమైన దాసంలో నుండుచుండి కరపత్రమున్నవుంచబడును.

ఏజంట్లు:—మెస్సర్సు దాదా అండ్ కో., పి. టి., మద్రాసు.

ఎల్లప్పుడు పెప్సు తీసికొనుము

PEPS

విషనిహారక ఆఘ్రాణ గుళికలు.

SUNSHINE

గ్లిసరిన్

సన్‌షైన్ గ్లాక్సో

బిడ్డలను బలిష్టముగ పెంచును.

ఇండియాలో డిస్ట్రిబ్యూటర్లు:

హెచ్. జె. ఫాస్టర్ అండ్ కో., లిమిటెడ్

బొంబాయి కలకత్తా మద్రాసు లాహోరు

దక్షిణఇండియాలో సోల్ సెల్లింగు ఏజంటు:

మార్టిన్ బర్న్ అండ్ కో., (ఇండియా) లిమిటెడ్.

పోస్టుబాక్సు నెం. 141

విచారణ సంఘం కావాలి

రైల్వేపనివారి తీర్మానం

రాజమండ్రి, సెప్టెంబరు 4: రైల్వేపనివారలసభ వి. ఆదినారాయణగారి అధ్యక్షతన రైల్వేకాలనీలో 2 తేదీన జరిగినది. వాటర్‌మన్ పి. రాములుగారు వాయ్యూపపైపులు తగిలిస్తుండగా ప్రమాదవశాత్తు కోలుతెగి మర్నాడు సంగారు ఆస్పత్రిలో మరణించిన పంచ్చగుణ వైశ్యవిధవ వైనమును విచారించుటకు రైల్వేయాజమాన్యము ప్రతినిధులు, అధికారులుగల విచారణ సంఘమును నియమించవలెనని తీర్మానించారు. శ్రీరాములు గారి కృతికి విసుచం సంతాపించారు.

ప్రసూతిశాలకు విరాళం

రాజమండ్రి, సెప్టెంబరు 4: చాకిరేవుల డిపోలవారు ప్రసూతి ఆస్పత్రి బాగుకట్టడములకు నిచ్చారు. డిపోలో పనిచేయుచున్నవారు ఇందుకు నియోగింప నిశ్చయించారు. దంగేటి నారాయణస్వామిగారి దీక్షకలవి యయ్యగారు జాలస్థలం లభించినది. అనకాపల్లి వాస్తవ్యులు శ్రీమతి కోరుకొండ పాపరాజమ్మగారు (శ్రీ కో. లింగమూర్తిగారి భార్య) రెండువేల రూపాయలకు ఇందుకు విరాళముగా డా॥ పాలకోడేటి సుబ్రహ్మణ్యగారి ద్వారా సంపారు.

ప్రాథమికవిద్యా ప్రచారము

ఆదవాని, సెప్టెంబరు 8: బళ్లారిజిల్లా కలెక్టరు ఆర్. డి. పాల్ యమ్మిగనూరులో మొన్న ప్రాథమికవిద్యాప్రచారక సంఘ ప్రారంభోత్సవం చేశారు. ఉదయం 8 గంటలకు బాలబాలికలు పౌరులతో కలిసి గ్రామోత్సవంచేసి మార్కెట్ ఆవరణలో సభ జరిపారు. మూడు వేల మంది వచ్చిన ఆ సభలో పాల్‌గారు ఉపన్యసిస్తూ ప్రజలకు విద్యాగంధము లేకుండే ప్రజాస్వామికం నర్థిల్లదన్నారు. నిర్బంధ విద్యాభ్యాసంవలన మేలు కలుగుతుంది. తలిదండ్రులు పిల్లల చదువుకు శ్రద్ధచెయ్యవలెను. ఈ సంఘానికి జయమగు గాక యని దీవించారు. హైస్కూలు హెడ్మాష్టరు పి. సురరాజరావు, మాచాని సోమప్పగారలు మాట్లాడిన తర్వాత వందనాచకంతో సభ ముగిసినది.

బాడ్లీ స్వరాజ్య ఆశ్రమము

బాన్సారి, సెప్టెంబరు 4: భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో దేశ విఖ్యాతి గాంచిన బాడ్లీ స్వరాజ్య ఆశ్రమము తిరిగి నేడు ఆ సంస్థయొక్క నిర్మాణానికు అప్పగించబడినది. మానేజ్మెంటు ఆశ్రమము ప్రభుత్వ ఆధీనంలో ఉన్నది. నేడు సాయంత్రము అయిదు గంటలకు తిరిగి దానిని ఆశ్రమాధికారు లాశ్రమించుకొన్నారు.

1928 లో సర్దార్ వల్లభాయిపటేల్ పన్ను నిరాకరణోద్యమము సాగిస్తూ ఉన్నప్పుడు ఈ ఆశ్రమమే ఉద్యమనేతలనివాస గృహమైయుండెను; అప్పటినుంచి బాడ్లీ తాలూకా దేశానికి గ్రువతారగా వెలుగుచూ వచ్చింది; ఆశ్రమము జిల్లాలోని రాజకీయ జీవితానికి కీలకస్థానమైనది. అట్టి ఆశ్రమము నేటి పునఃప్రవేశోత్సవ తరుణాన జిల్లా నిర్జనప్రదేశంగా కానపించినది. సత్యాగ్రహోద్యమంలో, వల్లభాయిపటేల్‌కు ఎక్కువ జీవన వల్లభుడు ప్రత్యక్షమయ్యెనో అట్టి ఆశ్రమము నేడు నిర్జీవముగా అనుపించెను. 37 నెలల తరువాత తిరిగి నేడు 'వల్లభాయి పటేల్‌కి జయ్', 'వందేమాతరం' అనే నినాదాలతో ఆశ్రమంలో కట్టడాలన్నీ ప్రతిధ్వనించినై.

ఆశ్రమం మానేజర్ అయిన శ్రీ ఉత్తమచంద్ షా, పూర్వము ఆశ్రమవాసిగా ఉన్న ఈశ్వరలాల్ పటేల్ మొదలైన ప్రముఖులు ముందు నడువగా ఒక కాంగ్రెసుసేవకదళము వారి నుగమించెను. ఈ విధంగా వీరందరును ఆశ్రమంలో ప్రవేశించారు.

తరువాత 'వందేమాతరం' నినాదాలు మిన్నుముట్టగా త్రివర్ణపతాక ఆరోపితమయ్యెను. ఉత్తమచంద్ షా ఏ. పి. విలేఖరితో ఇలా అన్నాడు: "1942, ఆగస్టు 9వ తారీఖున ప్రభుత్వము ఆశ్రమాన్ని స్వధీనం చేసుకుంది; తరువాత అట్టిబల్లో దీనిని అక్రమసంస్థగా ప్రకటించింది.

ప్రభుత్వస్వాధీనంలో ఉన్నందువలన ఆశ్రమం పాడైపోయింది. కట్టడాలు కూలిపోయేస్థితిలో ఉన్నవి. కట్టడాలకు సుమారు 50,000 రూపాయల నష్టంకలిగింది. ఆశ్రమంలోని ఇనపపెట్టెను పగలగొట్టడానికి ప్రయత్నించారు. కొన్ని కొన్ని వస్తువులు మాయమైపోయినవి. తోటలో పాతిన 800 చెట్లు ఎదుగు పొదుగూ లేకుండా అయిపోయినై. అరటితోట ఖిమయమై శ్రద్ధతీసుకొనకపోవడంవల్ల 25,000 రూపాయల నష్టం వాటిల్లినది." ఆశ్రమంలో ఆసుపత్రి కొద్దిరోజుల్లో తిరిగి స్థాపిస్తారు.

ఉత్తమచంద్ షా పూనాపట్టణ ఆశ్రమవిషయమై పటేల్‌తో మాట్లాడివస్తారు.

గురువారం పొద్దున ఆశ్రమంలో పతాక ప్రణామోత్సవం జరుగుతుంది; సూరత్ జిల్లాకాంగ్రెసుకమిటీ అధ్యక్షుడైన శ్రీ కన్యలాల్ దేశాయ్ పతాకారోపణ చేస్తారు.

తోకచుక్క

రాణాఘాట్, సెప్టెంబరు 4: ఇక్కడ మొన్న 3-వ తేదీ రాత్రి 8 గంటలవేళ ఆకాశంలో తూర్పుదిక్కున తోకచుక్క కనిపించింది. మధ్యమధ్య కాంతి హెచ్చుతూ, తగ్గుతూ ఇది ఒకగంటసేపు ప్రకాశించింది.

రైతు దినోత్సవం

సెప్టెంబరు 1వ విశాఖ జిల్లాలలోను రైతుదినోత్సవసభలు జరిగినవి.

తాడికొండ

కొల్లూరు వేంకటేశ్వర్లుగారి అధ్యక్షతన జరిగిన సభలో బెల్లంకొండ వీరయ్య, గోళ్లపేని నాగేశ్వరరావు మున్నగువారు ఉపన్యసించారు.

యేడిద

పి. జనార్దనరావుగారి అధ్యక్షతన రాత్రి సభజరిగింది. సభకు పూర్వం ఊరేగింపుచేశారు.

మునగపాక

పెంటకోట వెంకటరమణగారి అధ్యక్షతన జరిగిన సభలో కె. గోవిందరావుగారు ఉపన్యసించారు.

అలిమిలి

బహిరంగసభలో పి. రామకోటయ్యగారు ఉపన్యసించారు. ఈ వెంకటగిరి తాలూకా అంబలపూడి మున్నూరుగ్రామాల సభలలో బట్టేపాటి వెంకటసుబ్బయ్యగారు ఉపన్యసించారు.

మోదుకురు

ఊరేగింపు అనంతరం జరిగినసభలో దోనేపూడి నరసింహారావు, యానగని సత్యంగారలు మాట్లాడారు.

రామవరం

సాయంత్రం మల్లిడి వీరిరెడ్డిగారి అధ్యక్షతన జరిగినసభలో చింతం సత్యనారాయణ దాసుగారు ఉపన్యసించారు.

విడవలూరు

ఆలూరు బాలకృష్ణారెడ్డిగారి అధ్యక్షతను కోవూరుతాలూకా ఈగ్రామంలో జరిగినసభలో పూసపాటి నరసింహంగారు ఉపన్యసించారు.

బేతపూడి

కుడితిపూడి సత్యనారాయణగారి అధ్యక్షతను రైతులు సభ చేశారు. అంతకు ముందు ఊరేగింపుచేశారు.

వెల్లటూరు

22 జతల ఎడ్లతో ఊరేగింపుజరిగింది. విశ్వదాత చాకలి పి. రాఘవయ్యగారి అధ్యక్షతను సాయంత్రం జరిగిన బహిరంగసభలో మోటూరి రాధాకృష్ణ, కొల్లి సత్యనారాయణగార్లు ఉపన్యసించారు.

రాజవోలు

సాయంత్రం ఊరేగింపు అనంతరం కొంతుస్వామిరెడ్డిగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో వాకిరెడ్డి బాపయ్య, ఘంటా సీతారామయ్య ఉపన్యాసాలు చేశారు.

లింగనబోయినచర్ల

నగరసంకీర్తన చేయడమైనది. కటకం కెట్టి మార్రాజుగారి అధ్యక్షతన జరిగిన సభలో కేశిరెడ్డి నలపతిరావు, సుబ్బలసాంబమూర్తి, గుత్తుల శివరామమూర్తిగారలు ఉపన్యసించారు.

చూచికొండ

నగరసంకీర్తనం, ఎడ్లపందాలు, ఆటలపోటీలు జరిగినవి సి. ఆర్. వల్లభన్ గారి అధ్యక్షతన చేసినసభలో కె. రామజోగిగారు ఉపన్యసించారు.

మూలపేట

కె. గోవిందరావుగారి అధ్యక్షతన రాత్రి జరిగిన సభలో పెంటకోట వెంకటరమణగారు ఉపన్యసించారు.

నాగులాపల్లి

సాయంత్రం ఊరేగింపు అనంతరం కె. అప్పారావుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగినది.

పొన్నెకల్లు

దామినేని సంగయ్యగారి అధ్యక్షతన జరిగిన సభలో సుర్రం కోటయ్యగారు ఉపన్యసించారు.

మొగల్తూరు

సాయంత్రం గవరాజుగారి అధ్యక్షతన జరిగిన సభలో కలిదిండి బంగారంగారు ఉపన్యసించారు.

చిట్టిగూడూరు

చిలుకోటి వీరరాఘవయ్యగారి అధ్యక్షతన రాత్రి జరిగిన సభలో పి. సుందరంగారు ఉపన్యాసంచేశారు.

యడ్లపాడు

ఊరేగింపు తరువాత హెచ్. వెంకటరామయ్యగారి అధ్యక్షతన సభ జరిగింది. యం. బొలసుబ్రహ్మణ్యంగారు ఉపన్యసించారు.

తిప్పగుంటపాళెం

గూడూరుతాలూకా యీగ్రామంలో పెట్లెటి సుబ్బరామరెడ్డిగారి అధ్యక్షతను సభ జరిగినది. చెనిచిన సుబ్బయ్యగారు రైతుసమస్యలను గురించి ఉపన్యసించారు.

వెంకనపాళెం

సెల్లూరుతాలూకా యీగ్రామంలో చెన్నూరు రంగారెడ్డిగారి అధ్యక్షతను సభ జరిగినది. కేవూరు భరద్వాజగారు ఉపన్యాసం చేశారు. ఊరేగింపు జరిగినది.

కాకినాడ

సి. కె. రావుగారి అధ్యక్షతన జరిగిన సభలో పొన్నాడ మార్కండేయరాజుగారు రైతుఉద్యమంగురించి మాట్లాడారు. జె. వి. యస్. రామచంద్రంగారుకూడా ఉపన్యసించారు.

మదరాసు రేడియో

సెప్టెంబరు 8 శనివారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30 మ॥ 2-30 జగన్నాథ్ పింగళే మ॥ 2-10 సా॥ 6-0 యస్. పి. చంద్రవదన మ॥ 3-0 రికార్డులు. సా॥ 5-30; సా॥ 7-15 వి. వెంకటసుబ్బయ్యగుప్త రా॥ 8-0 చిత్తూరు సుబ్రహ్మణ్యశాస్త్రి.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; తెలుగులో వార్తలు. సా॥ 7-0 గీతావళి. 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 టి. యస్. వైద్యనాథన్ సా॥ 6-0 టి. సుందరి రా॥ 8-0 మదరాసులోవలె రా॥ 10-0 రికార్డులు.

మదరాసు ధరలు

మదరాసు, సెప్టెంబరు 6:

వేడుసెనగ: (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషిన్‌పప్పు డిలీవరీ సెప్టెంబరు 76-0-0 76-8-0 వేడుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంది) 1-కి చెక్కురకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ (పీల్చుటాక్కుతో సహా) రు. 152-0-0 పెంకాయనూనె 38 పౌనుగల రత్నా 1-కి 20-0-0 కొబ్బరికాయలు (ఏలేశ్వరరకం) 1100-కి 130-0-0 150-0-0: రెండోరకం కొరదాచేరి 95-0-0: 105-0-0: ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 195-0-0 శక్కెర: కాన్పూరు 51-0-1. 51-10-4.

లండన్ వెండి మార్కెటు

లండన్, సెప్టెంబరు 5:

వెండి వ్యాపారం మందంగా నుండి అతి స్వల్ప వ్యాపారం జరిగెను.

	నిన్నటి ధర	నేటి ధర
హాజరు	25½	25½
వాయిదా	25¼	25¼

బంగారు

మన్నికతైన బంగారుకడ్డీలు ఔన్సు 1-కి
హాజరు పౌ. 8-12-3 పౌ 8-12-3

లండన్ వేరుశనగ మార్కెటు

లండన్, సెప్టెంబరు 5

వేరుసెనగలు కొరొమాండల్ పప్పు – ఇండియా మూడుకోస్తా వరుకు ఎన్ను 1 కి నామకం

	నిన్నటిధర	నేటి ధర
	పౌ. 35-0-0	పౌ. 35-0-0

దిగువ పశ్చిమకోస్తా వరుకు ఎన్ను 1 కి నామకం

	పౌ. 35-0-0	పౌ 35-0-0

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, సెప్టెంబరు 5:

న్యూయార్కు దూది: అక్టోబరు 22.73/22.73 దినంబరు 22.75 / 22.75 జనవరి 22.69 / 22 69 మార్చి 22.62½/ 22.63 మే 22.55/ 22.55 జూలై 22.16/22.16 అక్టోబరు 21.17/ 21.17 దినంబరు 21.15 / 21.17.

జనవరి	—	—
మిడ్లింగ్ హాజరు		23.17
అక్టోబరు (గరిష్టధర)		22.74
(కనిష్టధర)		22.65

అక్టోబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	22.70
నిన్న ..	22.59
నేటి ముగింపు వెల	22.73
నిన్న ..	22 67

సరికొత్త బెల్జియం వజ్రములు

CUSTOMS DECLARATION
(DECLARATION EN DOUANE).

NAME AND ADDRESS OF ADDRESSEE: Bapalal & Co.,
Ramakoti Building, Rattan Bazar,
Park Town. MADRAS. INDIA.

Number of Parcels. (Nombre)	Description of outer packing, and of any special marks. (Nature de l'emballage, &c., et marques et numéros)	Gross weight of each parcel (Poids brut) lb	oz.	CONTENTS (Contenu) Note.—The contents must be described accurately as possible in accordance with the classification of the Customs Tariff of the. Statement of contents. (Désignation du contenu). A translation must be furnished in French or in the language of the country of destination when required by the regulations of that country.	Country of production or manufacture of each item. (Pays d'origine)
				Polished Diamonds	
One	Fully Addressed		2	186 Brilliants 15.12 Carats	Belgium
				18A1 6850/45	

గ్యారంటీ చేయబడిన మా సరికొత్త బెల్జియం వజ్రములలోనుండి మీరు భద్రముగాను సంతృప్తికరముగాను మీకు కావలసినవాటిని ఎన్నుకొనండి.

TELEGRAPHS DEPARTM
MADRAS 25 AUG 45
H M
Office Stamp.

23 IRC

Re. Bapalal Ramakotibuilding Rattanbazar Parktown madras.
Despatched new belgium made excellent Quality 19-64 carats

★

బాపలాల్ అండ్ కో, మదరాసు.



వాస్తవము, ఆ కట్టడములో మూడింట ఒకవంతు ఇండియా దేశమువల్ల లభించినది ఎందుకనగా తెలివిగల ఆ యింటి యజమాని తన అదనపు ఆదాయమును నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లలో దాచుటకు నిర్ణయించినాడు. తాను దాచుకొనిన పైకముమీద ఆయనకు లభించినవడ్డీ ఇంటి నిమిత్తము ఆయన చెల్లించిన పైకములో సూటికి 50 వంతులయ్యెను.

నేడు నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్టులు ఏదైన ఇతర సురక్షితమైన పెట్టుబడికంటె మంచివడ్డీని ఇచ్చును

కొద్ది పైకములను దాచుకొన కలిగేవారు రూ. 5లకు ఒక సర్టిఫికెట్టునుకొనవచ్చును. లేక ఒక్కొక్కటి అ. 4 అ. 8 రూ. 1 చొప్పున సేవింగ్సు స్టాంపులను కొనవచ్చును. సర్టిఫికెట్టులను స్టాంపులను గవర్నమెంటువారిచే నియమించబడిన అధికారముపొందిన ఏ ఏజెంటువద్దనైనను లేక సేవింగ్సు బ్యూరోలోను, పోస్టాఫీసులోను కొనవచ్చును.

నేను దాచుకొనగోరు ఏ మనిషియైనను అల్లు తానుదానుకొను ప్రతి రూ. 10లు 12 సంవత్సరకాలములో రూ. 15లు కాగలదు. ఈ విధమునతనదాని భాగ్యమునకు నిశ్చయముగా పునాదినివేయగలదు. పొదుపుచేయుచు డబ్బును కూడబెట్టుకొనుటకు ఇదియేగదయయము. ఎందుకనగా ఇప్పుడు సంపాదన ఎక్కువగానున్నది. మీరుచేతనైనంతవుంచిపెట్టి

నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్టులను కొనుడు

★ ప్రతి రూ. 10లు 12సంవత్సరముల తర్వాత రూ. 15లు అగును.
★ సూటికి 4½ వంతుల చొప్పున సాధారణ వడ్డీలభించును. దీనిమీద ఇన్‌కమ్‌టాక్సు లేదు.
★ చేరినవడ్డీతోకూడ మూడు సంవత్సరముల తర్వాత డబ్బును వుప్పు కొనవచ్చును (రూ. 5ల సర్టిఫికెట్టుకు 18 నెలలు

AAA 125.



విటమిన్ బి కావలసినంత కాపాడిన నెజిల్స్ మాల్టెడ్ మిల్క్ సేవింపుడు

అసుభ్రమైన పాలు, పాత్రి పాకము చేరినదే గాకుండా మంచి ఆరోగ్యము, నరముల పటుత్వము కలిగించి జీర్ణకారిగా తోడ్పడు "విటమిన్ బి" చేరిన నెజిల్స్ మాల్టెడ్ మిల్క్‌వలన మీకు ప్రత్యేకమైన లాభములెన్నేనిచే కూరును. అబ్బురపడినవారికిగాని, పిల్లలకు పాలు త్రాగించదలచిన తల్లులకుగాని కూడా ఈ నెజిల్స్ మాల్టెడ్ మిల్క్ ప్రయోజనకారి కా గలదు.

విటమిన్ 'బి' అదనపుగా చేర్చిన
నెజిల్స్ మాల్టెడ్ మిల్క్

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.